

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

కళాశాల భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి కండ్లకోయలో ఘటన
- ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానం..!

వివరాలు మెయిన్‌లో..

గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

- 350 గ్రాముల గంజాయి చాక్లెట్లు స్వాధీనం
- నాగోల్‌లో పట్టుకున్న ఎల్బీనగర్ ఎస్‌వోటీ, నాగోల్ పోలీసులు

వివరాలు 11లో...

జోరుగా నామినేషన్లు

- హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఊపందుకున్న నామినేషన్లు
- నామినేషన్లు వేసిన పలువురు ప్రముఖులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ గడువు సమీపిస్తుండడంతో హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నామినేషన్ల పర్వం ఊపందుకుంది. పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 147 నామినేషన్లు దాఖలయ్యాయి.

బీఆర్ఎస్ సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అంతకు ముందు ఆయన వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి నార్త్ జోన్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన అన్ని కార్యక్రమాలను యధావిధిగా కొనసాగిస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ లాస్య నందిత బోర్డు కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు అందజేయగా కాంగ్రెస్ కంటోన్మెంట్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల కూడా నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ షేక్‌పేట ఎమ్మార్వో ఆఫీస్‌లో నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహమ్మద్ అజారుద్దీన్ నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఇక బీఆర్ఎస్ నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ విజయనగర్ కాలనీ తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయగా కాంగ్రెస్ నాంపల్లి అభ్యర్థిగా ఫిరోజ్ ఖాన్ నామినేషన్ వేశారు. అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నామినేషన్ దాఖలు చేయగా, బీజేపీ అభ్యర్థిగా చెన్నబోయిన కృష్ణ యాదవ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు.

ఇక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు చేయగా కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి కూడా నామినేషన్ వేశారు. అలాగే కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కీసరలోని ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాధవరం కృష్ణారావు నామినేషన్ వేశారు. ఇక కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ కార్యాల యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేపీ వివేకానంద్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొలన్ హన్మంత్ రెడ్డి నామినేషన్‌లు దాఖలు చేశారు.



సనత్‌నగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- నామినేషన్ వేసిన మంత్రి

3 లో..

జనం జనం ప్రభంజనం
జనసంద్రంగా మారిన కీసర చౌరస్తా

- మేడ్చల్ నియోజకవర్గంలో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్
- కాంగ్రెస్ ర్యాలీకి భారీగా తరలివచ్చిన నేతలు
- మేడ్చల్‌లో ఇక మిగిలింది యుద్ధమే , మీరూ సిద్ధమా : తోటకూర వజ్రేష్ యాదవ్

7 లో..

జననేతకు
అడుగడుగునా జనం జేజేలు

6 లో..

వైష్ణవి భరత నాట్యం నయన మనోహరం



నవతెలంగాణ-కల్చరల్

రేడియో అన్నయ్య అక్కయ్యలుగా పేరు పొందిన ఆకాశవాణి బాలానంద కార్యక్రమం నిర్వహకులు నారాయణ గూడ లో ఆరంభించిన బాలానంద సంఘం లో పదేండ్ల ప్రాయం నుంచి భరతనాట్యం లో శిక్షణ పొందిన మెరుగు వైష్ణవి భరత నాట్య అరంగేట్రం రవీంద్ర భారతి ప్రధాన వేదికపై గురువారం జరిగింది..తొలి అంశం గా వైష్ణవి వినాయకుని స్తుతితో ఆరంభించి భరత నాట్య కళాకారిణిలకు పరీక్ష వంటివైన అలరింపు, వర్ణం అంశాలలో తగిన మెళుకువలతో మనోహరంగా నర్తించారు. త్యాగరాజ కీర్తన క్షీర సాగర నయనలో అభినయం ఆకట్టుకుంది..గురువు బద్రీనాథ్ మాడభూషి నట్టువాంగం చేయగా మంత శ్రీనివాస్ గానంతో సహకరించారు. వాయులీనంపై అనిల్ కుమార్,మృదంగం పై రాజగోపాలాచార్య,వేణువు పై శేషం రమణ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఆంధ్ర నాట్య కళాకారుడు కళా కృష్ణ ఆకాశవాణి సంచాలకులు ఉదయ శంకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బాలానందంలో వికసించిన వైష్ణవి ఉన్నత విద్య నభ్యసించి ఉద్యోగం చేస్తూ కూడా తన కళకు మెరుగులు దిద్దికొని అరంగ్రేటం చేశారని అభినందించారు. సప్తపది సినీ ఫేమ్ సబిత బాలానందం కార్యదర్శి కామేశ్వరి లు మాట్లాడుతూ వైష్ణవి పలు ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు



రౌడీ షీటర్ల ఇలాకాలో పోలీసులు

- రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఆరా
- కరుడుగట్టిన నేరస్తుల ఇండ్లకు వెళ్లిన సీనియర్ మహిళా అధికారులు
- 100 కుటుంబాలకు సీనియర్ మహిళా డీసీపీలు కౌన్సిలింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసేందుకు భద్రతను కట్టుదిట్టం చేశారు. కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. నగరవ్యాప్తంగా ఎక్కడిక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు తనిఖీలను నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా వేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై ఆరా తీస్తున్నారు. ఇదిలావుండగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఏడు జోన్లలో పనిచేస్తున్న సీనియర్ మహిళా అధికారులు నగరంలో కరుడుగట్టి నేరస్తుల ఇండ్లకు వెళ్లారు. డీసీపీలు డీ.సునితారెడ్డి, పుష్పా, డీ.ప్రశన్న, చందనాదీప్తీ,శిల్పవలి, నిఖితా, డీ. కవితా ఇలా సీనియర్ అధికారులు ఉదయం 7 గంటలకల్లా రౌడీషీటర్లు, పాతనేరస్తుల ఇండ్లకు వెళ్లారు. అందుబాటులో ఉన్న నేరస్తులతోపాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రస్తుతం వారు ఏంచేస్తున్నారు, ఎక్కడ ఉన్నారు, ఉపాధి ఎంటీ, ఏమైనా నేరాల్లో పాల్గొంటున్నారా అనే తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాలతోపాటు కుటుంబ పోషణ ఎలా సాగుతుందో అడిగి తెలుస ుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి నేరాల్లో పాల్గొనవద్దని నచ్చజెప్పాలంటూ వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బయటకు వెళ్లిన సమయంలో ఏదైనా అనుకోని సంఘటన చోటుచేసుకుంటే అందులో మీ ప్రమేయం లేకున్నా కేసులు

మిగతా 11 లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

ఉస్మానియా మెడికల్ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఉస్మాంయా మెడికల్ కళాశాలకు ఐఎస్ఓ 21001 గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా గురువారం సంస్థ ప్రతినిధి శివయ్య ఐఎస్ఓ 21001 గుర్తింపు పత్రాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ రెడ్డి మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏ వైద్య కళాశాలకు దక్కని గుర్తింపు మొదటిసారిగా ఉస్మానియా మెడికల్ కాలేజీకి లభించడం కళాశాలకు గర్వకారణమన్నారు. కాలేజీలో అందిస్తున్న నాణ్యమైన విద్యా ప్రమాణాలు, భద్రత, సామర్థ్యం, కళాశాలలోని గ్రీన్ ఎన్వరాన్మెంట్, అధ్యాపకుల విద్యా బోధన ఉద్యోగుల కృషివల్లే ఇంతటి గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి డాక్టర్ జయ, ఫిజియాలజీ హెచ్ఓడీ డాక్టర్ పద్మిని, ప్రొఫెసర్లు పద్మావతి అనిత ఎంపీహెచ్ఈఓ వేణు గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

● సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత విప్లవోద్యమ అగ్రనేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ హైదరాబాద్-రంగారెడ్డి-మేడ్చల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ సి.పి భవన్‌లో భారత విప్లవోద్యమ నేత చంద్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంధ్యక్క మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కర్నూలు జిల్లా వెలుగోడు గ్రామంలో జన్మించారని, దేశభక్తి ప్రేరణతో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. దేశంలో 14 రాష్ట్రాలలో పార్టీని ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సుదీర్ఘ పోరాటాన్ని నడిపించారని, సిపి తన జీవితకాలం మొత్తం విప్లవోద్యం కోసం పనిచేసి ప్రాణాలర్పించారని తెలిపారు. సిపి రెడ్డి చూపిన బాటలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించాలని గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల స్ఫూర్తి తో సిపి రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో ప్రజలు, మేధావులు, విద్యార్థులు కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను మరింత దృ ఢంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకురాలు జి. అను రాధ, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరళ, భారతి. పి.డి.ఎస్.యు గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్ష కార్యదర్శులు నవీన్, పొడపంగి నాగరాజు, ఉపాధ్యక్షులు మందుల సైదులు, జిల్లా నాయకులు శ్యామ్, మేనేజర్ ప్రజాపంథా మల్లిక్, సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

అమరుల వీరుల ఆశయాలు సాధించాలి

భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎందరో అమరులు అసువులు బాసారని, వారి ఆశయ సాధన కోసం పాటు పడాలని సి.పి.ఐ (ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కే.రమ, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో చంద్ర పుల్లారెడ్డి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్, పి.ఓ.డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వరలక్ష్మి, పుష్ప, పి.వై.ఎల్ నాయకులు కిరణ్, బంగారి శ్రీనివాస్, ఆంజనేయులు, ఆటో యూనియన్ నాయకులు రవీందర్, భవన నిర్మాణ నాయకులు రాజు, మహదేవ్, సాయి, రాజు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సలహా కేంద్రం ప్రారంభం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని అందుబాటులో న్యాయ సేవలు, న్యాయపరమైన అవగాహన కోసం హైదరాబాద్ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ వారు గురువారం కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఆవరణలో ఉచిత న్యాయ సలహా, సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, లీగల్ సర్వీసెస్ అధ్యక్షురాలు ఎస్. ప్రేమావతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఉచిత న్యాయ సలహా, సహాయ కేంద్రంలో సేవలు అందించటానికి సంస్థ పానెల్ అడ్వకేట్, పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థినులు ఈ సేవలను ఉపయోగించుకొని న్యాయ పరమైన సమస్యలను చట్టాలకు లోబడి తగిన పరిష్కార మార్గాలను ఎంచుకోవచ్చునని చెప్పా రు. రాతపూర్వక ఫిర్యాదులను లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి రాధికా జైస్వాల్‌కు అందచేయవచ్చునని తెలిపారు. విద్యార్థినులు చక్కగా చదువుకొని వృద్ధిలోకి వచ్చి తమ కాళ్ళ మీద తాము నిలబడి విశ్వ విద్యాలయానికి ఎంతో పేరు తేవాలని కోరారు. సంస్థ ప్యానెల్ అడ్వొకేట్ రామసుభద్ర, పారా లీగల్ వాలంటీర్లు మజీదుద్దిన్, మహమ్మద్ రజాక్‌లను పరిచయం చేసారు. ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ విజ్జులత మాట్లాడుతూ.. విద్యార్థినిలకు ఉపయోగకరమైన కేంద్రాన్ని తమ ఆవరణ లో ప్రారభించినందుకు లీగల్ సర్వీసెస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినులు సేవలు వినియోగించుకొని చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సరస్వతమ్మ, సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ కె ముత్తు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ అడ్వొకేట్ అనంత రఘు, సంస్థ కోఆర్డినేటర్ అబ్దుల్ వాసి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శైలజ, జేపీవీ లక్ష్మి, డాక్టర్ జ్యోతి, పి అర్ ఓడాక్టర్ కృష్ణాజిరావు, విశ్వవిద్యాలయ విద్యార్థినులు పాల్గొన్నారు

అభివృద్ధిని చూసి గెలిపించండి..

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ



నవ తెలంగాణ-అంబర్‌పేట:

గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఆదరించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం కాచిగూడ లింగంపల్లి చౌరస్తాలో రాఘ వేంద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎన్నో పెండింగ్ పనులు శాశ్వత సమస్యల పరిష్కారానికి కృషి చేశానని బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, పార్టీ మేనిఫెస్టోను చూసి ప్రజలు తిరిగి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇ.విజయ్ కుమార్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి, రామ్ చందర్ రాజ్, నాయకులు సిద్ధార్ధ ముదిరాజ్, చంద్రమోహన్, మేడి ప్రసాద్, ఎర్ర భీష్మ దేవ్, లవంగు ఆంజనేయులు, మోర శ్రీరాములు ముదిరాజ్, ఆమనూరు సతీష్ బాబ్లీ, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు తదితర నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన సీహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ గురువారం విజయనగర్ కాలనీ తహసీల్దార్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్న ఎం.రాజేందర్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి పూసరాజు గురువారం భారీ ర్యాలీ నడుమ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు ఎంపీ లక్ష్మణ్‌తో కలిసి ముషీరాబాద్ లోని ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి లేకుండా చేశారన్నారు. నీళ్ళు, నిధులు నియామకాల పేరుతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అందరికీ మొండి చేయి చూపించి, తన కుటుంబాన్ని మాత్రం బంగారు కుటుంబంగా తీర్చిదిద్దుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పొరేటర్ రవి చారి, నాయకులు మద్దూరి శివాజీ, రామేశ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముఠా గోపాల్ నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేష న్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించి ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దానన్నారు. యావత్ ప్రజలు తన వైపే ఉన్నారని అత్యధిక మెజారిటీతో గెలుపొంది ముషీరాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ లను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ నగర్ మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాసరెడ్డి, నాయకులు హరిబాబు యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం 10 | నవంబర్ 10 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌కి తెలంగాణ ప్రైవేట్ సెక్టార్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-వనస్థలిపురం

సీపీఐ, తెలంగాణ జన సమితి బలపర్చిన ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ కి గురువారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా వారిని కలిసి అభినందనలు తెలియజేసి, సంపూర్ణ మద్ద తు ఇస్తున్నట్టుగా తెలంగాణ ప్రైవేట్ సెక్టార్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర శ్రీహరి గౌడ్, జి రాజు, రామ్మో హన్, ఎర్ర రమేష్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఎర్ర శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ మధుయాష్కి గౌడ్ నిజాయితీపరులు సౌమ్యులు ,ప్రజల గురించి ఎల్లప్పుడూ మంచి ఆలోచించే మనిషి విద్యార్థులకు, యువకులకు, అండగా ఉండేటటువంటి ప్రజల మనిషి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, సోనియాగాంధీకి తెలంగాణ అవసరం ఏంటో వివరించి తెలంగాణ తీసుకురావడంలో కృషి చేసినటువంటి మధుయాష్కి గౌడ్ ని ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.

సనత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్

నామినేషన్ వేసిన మంత్రి



నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని.. బ్రహ్మాండమైన మెజార్టీతో మూడోసారి విజయం సాధిస్తానని బీఆర్ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం సికింద్రా బాద్‌లోని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి ఆయన సమర్పించారు. ముందుగా ఆయనకు వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో వివిధ ఆలయాల పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం తన తల్లి తలసాని లలితాబాయి కాళ్ళకు మొక్కి ఆమె ఆశీర్వాదం పొందారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి బన్సీలాల్ పేట లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్దకు చేరుకొని అక్కడ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ఆయన వేలాది మంది పార్టీ నా యకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సిటీ లైట్ హోటల్, బాటా, ప్యాట్నీ, హరి హరహర కళా భవన్ ల మీదుగా నార్త్ జోన్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. దారిపొ డవునా కార్యకర్తల నినాదాలు, డప్పు చప్పు ళ్ళతో ఎంతో కోలాహలం నెలకొన్నది. రెండు చోట్ల అభిమానులు గజమాలలను భారీ క్రేన్ సాయంతో మంత్రికి అలంకరించారు. నామినేషన్ సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, ముఖ్యమంత్రి గా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలోనే అభివఅద్ధి జరిగిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలో 70 వేల మంది అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వడం జరిగిందని, 30 వేల ఇండ్ల నిర్మాణం జరుగుతున్నదని చెప్పారు. మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభిం చిన అన్ని కార్యక్రమాలను యధావిధిగా కొనసాగిస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కోలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత లక్ష్మీపతి, బీఆర్ ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేషన్ రాజు, కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన శ్రీనగర్ కాలనీలోని ఒరిస్సా రాష్ట్ర వాసులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎమ్మెల్యే మాగంటి గోపీ నాథ్ ఆఫీస్‌లో, శ్రీనగర్ కాలనీ డివిజన్ నాయకుడు అప్పు ఖాన్ ఆధ్వర్యంలో వెంకటగిరిలో సుమారు 10 సంవత్సరాలు నుంచి ఓటు హక్కు కలిగిన ఒరిస్సా కు చెందిన 50 మంది గురు వారం మాగంటి గోపీనాథ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. లాక్ డౌన్ సమయంలో ఎంతో మంది కోవిడ్ బారిన పడి మరణిస్తున్న సమయంలో వారికి పెద్ద దిక్కుగా కేసీఆర్ ఒక్కరే ఆదుకొని ఆహారం, టీకా, సొంత ఊర్లకు వెళ్లడానికి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసి రూ. 2000/- డబ్బు ఇచ్చి ఇంటికి పంపారని వారు తెలిపారు. ఈ రోజు తాము ప్రాణాలతో బతికి తిరిగి హైదరాబాద్ లో పని చేస్తున్నాం అంటే అది కేసీ ఆర్ దయా అని కొనియాడారు. అలాగే మాగంటి గోపీనాథ్ కూడా ప్రాణాలకు తెగించి మరి కరోనాకు ఎదురొచ్చి నిలబడి ప్రతీ ఒక్కరికి టీకాలు వేయించి, ప్రతీ గల్లీ తిరిగి శాని టైజర్ చేయించి అందరికి రోజూ అన్నం పెట్టారని తెలిపారు. ఆ కఅతజ్ఞతోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నాం అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాభివఅద్ధి చేసిన కేసీఆర్ ను మళ్ళీ గెలి పించుకుంటామని చెప్పారు. మాగంటి గోపీనాథ్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానిం చారు. వీరంధరకి ఎటువంటి అవసరం వచ్చిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. యూసు ఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బసవరాజు వాన్నారు. పార్టీలో చేరినవారు ప్రతాప్ కుమార్, డీజే నాయక్, అశోక్ బెహరా, దీపక్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల నామినేషన్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ కంటోన్మెంట్ నియో జకవర్గ అభ్యర్థి డాక్టర్ వెన్నెల గురు వారం రిటర్నింగ్ ఆఫీసర్ మధుకర్ నాయక్ వద్ద తన నామినేషన్ దాఖ లు చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో తన గెలుపు తధ్యమని, కాంగ్రెస్ పార్టీకి ఈసారి అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అది కాకుండా తన తండ్రి గద్దర్ అభిమానులు అనేక మంది తనకు మద్దతిస్తున్నారని చెప్పారు.

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందిస్తాం



కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంత మొందిస్తామని కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజక వర్గంలోని బోలక్‌పూర్ డివిజన్‌లోని పలు బస్తీలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలోని అవినీతి బీఆర్ఎస్ పాల నను పూర్తిస్థాయిలో అంత మొందించే సమయంఆసన్నమైందన్నారు. యావత్ ప్రజ లు ముక్త కంఠంతో ఈ అవినీతిపై బహి రంగంగా ప్రశ్నిస్తున్నారని తమ ఓటుతో సమాధానం చెబుతారన్నారు. ముషీ రాబాద్ నియోజకవర్గంలో సంక్షేమ పథ కాల్లో తీవ్ర స్థాయిలో అక్రమాలు జరిగాయ న్నారు. తన సొంత వారికే సంక్షేమ పథకా లు వర్తింప జేస్తూ సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పాలన లోనే పేద వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో నాయకులు అనిల్ కుమా ర్‌యాదవ్, టిల్లు యాదవ్, కల్ప న యాదవ్, అంజి యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ నామి నేషన్ వేస్తున్న సందర్భంగా గురువారం ముం దుగా జూబ్లీ హిల్స్ పెద్దమ్మ దేవాల యానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అత్యాధిక మెజార్టీతో గెలు పొందాలని ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోపీనాథ్ మాట్లాడుతు నామి నేషన్ వేయడానికి వెళ్లే ముందు అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ, వుభసూచికం అని తెలిపారు. పూజలో బీఆర్ఎస్ జూబ్లీ హిల్స్ ఎన్నికల ఇన్‌చార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్ సతీసమేతంగా పాల్గన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్ర దీప్‌కుమార్, డివిజన్ నాయకులు రామ కృష్ణ, సురేంద్రయాదవ్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ నామినేషన్



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ షేక్ పేట ఎమ్మార్వో ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన నామినేషన్ బూత్‌లో గురు వారం మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డితో కలిసి వచ్చి నామినేషన్ దాఖ లు చేశారు. అనంతరం గోపీనాథ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియో జకవర్గం నుంచి మూడోసారి ఎమ్మె ల్యేగా గెలిచి తీరతానని చెప్పారు. ఎంతమంది పోటీలో ఉన్నా నియోజక వర్గంలో అన్ని కులాల, మతాల ఓట ర్లు తన వెంటే ఉన్నారని, గత తొమ్మి ది సంవత్సరాలుగా నిత్యం ప్రజలలో తిరుగుతూ ప్రతీ ఒక్కరికి న్యాయం చేశానని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం 10 | నవంబర్ 10 2023 | www.navatelangana.com

అట్టహాసంగా లాస్య నందిత నామినేషన్

నవతెలంగాణ-కంటోన్మెంట్



బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ లాస్య నందిత గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా గృహలక్ష్మి కాలనీలోని తన నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరిన ఆమె.. కార్యకర్తలు, అభిమానులతో కలిసి బోర్డు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం నందిత సోదరి నివేదిత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ ముదిరాజ్ రమేష్ కుమార్ రెడ్డిలతో కలిసి రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద నామినేషన్లను సమర్పించారు. అనంతరం నందిత మీడియాతో మాట్లాడుతూ ఎక్కడకు వెళ్ళినా ప్రజలు తమకు అభిమానం చూపుతున్నారని.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలే తన గెలుపునకు దోహదపడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి గ్జజ్జల నాగేష్ తో పాటు పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

కళాశాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కృషి

ప్రిన్సిపాల్ ప్రొ.డి.శ్రీరాములు ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

నవతెలంగాణ-ఓయూ

తమ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల విద్యార్థులను విద్యా, ఉపాధి కల్పన, సాంస్కృతిక కార్యక్రమాల,క్రీడల్లో ముందు ఉంచడానికి కోసం నిత్యం కఅషి చేస్తామని కామర్స్ అండ్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్,ఎంబీఏ హెడ్ ప్రొ.డి.శ్రీరాములు అన్నారు. గురువారం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళశాల ఆధ్వర్యంలో కంప్రెహెన్సివ్ హెల్త్ మేనేజ్మెంట్ వారి సంయుక్త ఆధ్వ ర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్, బ్లడ్ డోనే షన్



డ్రైవ్ చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్య సం రక్షణ కోసం నిత్యం వ్యాయామంతో పాటుగా నిత్యం క్రీడల్లో పాల్గన్నాలని కోరారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వద్దని 3 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని ప్రొ.శ్రీరాములు సూచించారు. ఈ సందర్భంగా కంప్రెహెన్స్వ్ వైద్యులు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు, రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్‌ను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు వైస్ ప్రిన్సిపాల్ జి.నరేష్ రెడ్డి, డీన్ ప్రొ.వెంకటయ్య,ప్రొ.గంగాధర్, ప్రొ. చెన్నప్ప, ప్రొ.సుమలత, అలూమిని డా.శరత్ చంద్ర రెడ్డి, సీఈఓ ఓటిబిఐ డా.హఫీజ్ పాషా, ప్రొవిద్యా సాగర్,ప్రొ.అప్పారావు, ప్రొ. ఫ్యాట్రిక్, ప్రొ.స్మిత సాంబ్రాణి, ప్రొ.సుధ, ప్రొ.జహంగీర్, ప్రొ.కవిత దేవి, ప్రొ.శ్రీనివాస్, డా.సమున్నత, డా.శ్రీనివా సరావు, డా.దివ్యగ్రేస్, డా.స్వరూప, డా.అనూ ష, డా.వైష్ణవి,డా.మౌనికి, పాల్గొన్నారు.

అభివఅద్ధిని చూసి కారుకు ఓటెయ్యండి

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణను అభివఅద్ధి పథంలో నడిపించారని, ఈ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అనిడిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఇతర పార్టీల మాయమాటలకు మోసపో వద్దని, బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేసి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని తెలంగాణ ప్రజలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, ఈ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.

కమిటీ రద్దు : డా.శేఖర్

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కాలేజ్ లెక్చరర్ సమితి కమిటీని రద్దు చేస్తున్నట్టు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కాలేజ్ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కట్టా శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో నూతన కమిటీని ప్రకటిస్తామని అన్నారు. కొందరు పాత కమిటీ లో ఉన్నవారు వారి రాజకీయ స్వలాభం కోసం ఇన్‌చార్జులుగా ఉన్నట్టు పేపర్ ప్రకటనలు ఇస్తున్నారు అని.. అలాంటి ప్రకటనలతో తమ ప్రయివేటు డిగ్రీ కాలేజ్ సమితికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. తాము ఏ రాజకీయ పార్టీకి మద్దతు తెలుపలేదని.. ప్రయివేటు డిగ్రీ కాలేజ్ సమితిని సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పద్మారావు నగర్‌లో బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-బేగంపేట్

బీజేపీ సనత్ నగర్ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డికి మద్దతుగా వారి తనయుడు మర్రి పురుషోత్తం రెడ్డి బన్సీలాల్ పేట్ డివిజన్ పద్మారావు నగర్ తాడి కంపౌండ్ చౌరస్తా ప్రాంతం, బల్ రామ్ కాంపౌండ్, బ్రూక్ బాండ్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. స్థానిక బీజేపీ నాయకులు హరనాథ్ నాయి , వై. సురేష్ కుమార్, వై శ్రీనివాస్, ఉమేష్ ఖండేల్వాల్, రామకఅష్ణ, దుర్గా ప్రసాద్, అండాలు, శ్రీకాంత్, శ్రీకర్ , గుంటి సత్యనారాయణ తదితరులు పాల్గన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన నవీన్ యాదవ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి నవీన్ యాదవ్ రెండోసారి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం షేక్‌పేట ఎమ్మార్వో ఆఫీస్‌లో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని కులాల మతాలవారు తనకు అండగా ఉన్నారని, ప్రతి ఒక్కరూ తనను ఆదరిస్తారని తెలిపారు. ఓటర్ల సలహా మేరకే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈసారి తప్పకుండా గెలిచి తీరతానని ధీమా వ్యక్తం చేశారు. యువకులు భారీగా పాల్గని ఊరేగింపుగా నామినేషన్ ఆఫీస్ వద్దకు వచ్చారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ అభ్యర్థి ఎన్‌వీ ఎస్ఎస్ ప్రభాకర్ నామినేషన్ సందర్భంగా గురువారం పార్టీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నెలకు రూ. 24000 ఇవ్వాలి

సీఐటీయూ నాయకుల డిమాండ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



మున్సి పల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకులు అశోక్, నాగేష్ డిమాండ్ చేశారు. వెంగళరావు నగర్ డివిజన్ మధురానగర్‌లో మున్సిపల్ కార్మికులకు యూనియన్ మెంబర్షిప్ ఇచ్చే సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 24000 ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇచ్చిన వారికే మనం ఓటు వేయాలని తీర్మానించారు. రోడ్లు ఊడిచి మున్సిపల్ పనిచేసే కార్మికులందరూ, చిన్న వయసులోనే అనారోగ్యాలకు గురై వివిధ వ్యాధుల బారినపడి చాలామంది మరణించడం జరుగుతోందన్నారు. వీరిని దఅష్టిలో పెట్టుకొని కార్మికులందరినీ కూడా పర్మినెంట్ చేయాలన్నారు.కార్యక్రమంలోకోటమ్మ,జగన్,ఎల్లయ్య,వెంకటయ్య, నాగమణి, తదితరులు పాల్గన్నారు.



కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహమ్మద్ అజారుద్దీన్ గురువారం నామినేషన్ వేశారు. అతనితోపాటు సికింద్రాబాద్ కాంగ్రెస్ డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్ పాల్గన్నారు.

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి బడా గణేష్ లైబ్రరీ సర్కిల్ నుంచి రైల్వే గేటు మీదుగా ర్యాలీగా తరలివెళ్లి ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో రిట ర్నింగ్ అధికారికి 4 సెట్లు నామి నేషన్ వేశారు. మొదటి నామినేషన్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి వేశారు.కార్యక్రమంలో బీజేపీ నేతలు విష్ణువర్ధన్ రెడ్డి,అమర్నాథ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

నీతి, నిజాయితీకి కట్టుబడి ప్రజలకు సేవ చేస్తా...



- **బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తానని, నీతికి, నిజాయితీకి కట్టుబడి తాను ప్రజలకు సేవ చేస్తానని ప్రజలు స్వేచ్ఛగా మెలిగేటట్లు తాను కృషి చేస్తానని తెలియజేశారు. ఇక్కడున్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాను కాబట్టి తనకు ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతారెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మల్కాజిగిరి ఇన్‌చార్జి పదం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం



- **కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ నామినేషన్ సందర్భంగా చేపట్టిన ర్యాలీ హోరెత్తింది. గురువారం ఆలయాలలో ప్రత్యేక పూజలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల చేసి, అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు, బోనాలు, డప్పు కళాకారుల విన్యాసాల నడుమ ర్యాలీ ముందుకు రెట్టింపైన ఉత్సాహంతో ర్యాలీ తీశారు. కార్యకర్తలు, అభిమానులు భారీ గజ మాలతో బండి రమేష్‌ను సత్కరించారు. కేపీహెచ్బి నుండి మూసాపేట్‌లోని జోనల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలు దేరి వెళ్ళారు. ఈ ర్యాలీలో టీపీసీసీ ప్రతినిధి సత్యం శ్రీరంగం, యువ నేత గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఎన్ఎస్‌యుఐ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.. పార్టీ నేతలు కార్యకర్తల ఉత్సాహం తనకి బలాన్ని చేకూర్చిందన్నారు. ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే కర్ణాటకలో అక్కడ ప్రకటించిన గ్యారెంటీలు విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 30వ తేదీన కాంగ్రెస్ దెబ్బకి బీఆర్ఎస్ బాక్స్ బద్దలవుతుందని ఘాటుగా స్పందించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, పేదవాడు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్న మూడు లక్షల రూపాయలు, అందించడంలో వైఫల్యం చెందినందుకు 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, యం.ఎన్. రెడ్డి నగర్‌లో, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు, కె.యం.ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. ఎం.ఎన్.రెడ్డి నగర్ , దత్తాత్రేయ నగర్‌ను ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం జరిగిందన్నారు. ఇక్కడ చుట్టుపక్కల కాలనీలలో కరెంటు ప్రాబ్లంని అరికట్టడానికి, అందులో విద్యుత్ సబ్ సబ్ స్టేషన్‌ను, ఏర్పాటు చేయించాలనుకున్నాను. కానీ పాలకుల నిర్లక్ష్యంతో, అది నిలిచిపోయింది. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే, ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసే, కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీకు అండగా తోడుగా నేను ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు యం. ఎన్. రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ కర్నే శ్యామ్, పండరయ్య, తిరుపతయ్య, నరేంద్ర చారి, సత్యానారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



యువత సెంట్రల్ ఉద్యోగాలపై దృష్టి పెట్టాలి



నవతెలంగాన-సిటీబ్యూరో

సెంట్రల్ లెవల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కాంపిటీటివ్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు అంజుస్ అకాడమీ ఒక మంచి వేదిక. గురువారం దిల్ సుఖ్ నగర్‌లో అంజుస్ అకాడమీ కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకేల రాగవెందర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, డా, గదాడాసు, ప్రో.డా. టి. వెంకటేశ్వర్లు, కార్తీక్ యాదవ్, కో-ఆపరిటివ్ బ్యాంక్ మ్యానేజర్ పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో యువత సెంట్రల్ ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు నిత్య అధ్యయనం, అనుభవం కలిగిన అధ్యాపకుల బోధన' పర్యవేక్షణ కూడా ఎంతో అవసరం అన్నారు. అంజుస్ అకాడమీ డైరెక్టర్ ఎనుపోతుల ఆంజనేయులు మాట్లాడుతూ బ్యాంక్, రైల్వే ఎస్.ఎస్.సి లాంటి సెంట్రల్ ఉద్యోగ సాధనకు అవసరమైన సబ్జెక్ట్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రోత్సహించే అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని. ఉద్యోగ సాధనలో తలెత్తే సందేహాలను నివృత్తి చేసేలా కోచింగ్ ఇవ్వనున్నారని తెలిపారు. కొన్ని నెలలుగా స్టేట్, సెంట్రల్ లో వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్లకు అవసరమైన సబ్జెక్ట్, సమాచారాన్ని అందించడంతో అతి తక్కువ కాలంలోనే విద్యార్థి, నిరుద్యోగుల నుంచి మంచి స్పందన లభించింది. కొంత మంది నిరుద్యోగ యువత అభ్యర్థన మేరకు ప్రత్యేక దృష్టితో అంజుస్ అకాడమీ డైరెక్టర్ ఎనుపోతుల ఆంజనేయులు ఇంక నుండి ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా అతి తక్కువ ఫీజులతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు కోసమే కోచింగ్ సెంటర్ ప్రారంభించామని, అత్యధిక మంది నిరుద్యోగులకు ఉద్యోగ సాధనకు అవసరమైన సమాచారాన్ని అందించాలనే సదుద్దేశంతో అంజుస్ అకాడమీనీ గురువారం ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో అంజుస్ అకాడమీ ఫ్యాకల్టీ శహనాజ్, ప్రశాంతి, వెంకటేష్‌లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది



- **మర్రి సతీమణి మమతారెడ్డి,**
- **కార్పొరేటర్ సునీత రాము యాదవ్**

నవతెలంగాణ-మల్కాజిగిరి

మహిళల భద్రతకు భరోసాతో పాటు మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి, కార్పొరేటర్ సునీత రాము యాదవ్‌లు అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ కమిటీ హాల్‌లో గురువారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యల గ్రూపు మహిళల సమావేశం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తామని, రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్యల గ్రూపు సభ్యులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం



- **కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని ఈ అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేస్తూ, ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్‌లోని ఓ బార్బల్ షాప్‌లో హెర్ కటింగ్ చేశారు. డివిజన్ పరిధిలోని అంబెడ్కర్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, మహాత్మాగాంధీ నగర్, గణేష్ నగర్, తారకరామ్ నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. అందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీ కి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ బస్తీ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్న కేపీ వివేకానద్‌కి దేవుడి ఆశీస్సులు ఉండి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో దిగ్విజయంగా విజయభేరి మోగించాలని సర్వమతాలు హిందూ, క్రిస్టియన్, ముస్లిం, బౌద్ధ, మత పెద్దలు ప్రార్థనాలు చేశారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చెత్తకు నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వెనుక హెచ్ఎంటీకి చెందిన కాళీ స్థలంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టారు. దట్టమైన పొగతో భారీగా ఎగసిపడిన మంటలు చూసి, చుట్టుప్రక్కల వాసులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న జీడిమడ్ల పోలీస్ ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు.



బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి. వివేకానంద్ నామినేషన్ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీ.ఎఫ్.సీ.ఎస్ చైర్మెన్ మన్నే రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నామినేషన్ వేసిన కోలన్ హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు కొలన్ హన్మంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో పాటు లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో ఐడీపీఎల్ లోని రాయల్ ప్యాలెస్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సమయంలో కొలన్ హన్మంత్ రెడ్డి వెంట తన కుటుంబసభ్యులు, కె.ఎం.ప్రతాప్, నర్సారెడ్డి భూపతి రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, కేపీ విశాల్, శ్రావణ్ కుమార్, జహంగీర్ భాయ్, ఆర్. లక్ష్మి, జేమ్స్, శ్రీధర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండ చెరువు పరిశీలించిన మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ సమీపంలోని బండ చెరువును గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ చెరువు స్థలాలు రోజు రోజుకు అన్యాక్రాంతం అయిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చెరువు స్థలాలు కబ్జాకు గురి కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తన పదవీ హయంలో మల్కాజిగిరిలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల స్థలాలు కబ్జాకు గురి కాకుండా అన్ని చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల వేళ తాను ప్రచారంలో ఉండటంతో మళ్ళి చెరువు స్థలాల, కబ్జాలకు రెక్కలు వచ్చాయన్నారు. బండ చెరువు స్థలాలు పరిరక్షణకు చర్యలు చేపట్టాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాము ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, వినోద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జన నేతకు అడుగడుగునా జనం జేజేలు

- మహిళల బోనాలు, భారీ బైక్ ర్యాలీలు, అభిమానుల డ్యాన్సులు,
- గజమాలతో విజయోత్సవాన్ని తలపించిన నామినేషన్ల పర్వం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో నిత్యం ప్రజల్లో ఉండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి, ముచ్చటగా మూడవ సారి ప్రజల ఆశీర్వాదంతో మరోమారు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రజానాయకుడు, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కె.పీ.వివేకానంద నామినేషన్ దాఖలు కార్యక్రమం గురువారం విజయోత్సవ ర్యాలీని తలపించింది. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో భాగంగా ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద వేదపండితులు, ఇమామ్లు, పాస్టర్లు, జైన మత పెద్దలు కె.పీ.వివేకానంద్‌కి ఆశీర్వచనాలు అందజేయగా అనంతరం సూరారంలోని కట్టమైసమ్మ దేవాలయం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పీఏ.వివేకానంద్‌లు నామినేషన్ల పత్రాలకు అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కట్టమైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ...అమ్మవారి ప్రత్యేక పూజల అనంతరం కట్టమైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ డిజె పాటలు, అభిమానుల డ్యాన్సులు, మహిళల బోనాలతో అట్టహాసంగా ప్రారంభమైంది. సూరారం చౌరస్తా వద్ద....సూరారం చౌరస్తా వద్ద అభిమానులు చేసిన డ్యాన్సులతో ర్యాలీ జోరుగా ముందుకుసాగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభుపూర్ రాజుతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ సన్నా శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావు నామినేషన్‌కు వెళ్లిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో తెలంగాణలో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. గురువారం నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలతో సిద్ధమయ్యారు. ఇప్పటికే ఆయా పార్టీల కీలక నేతలు నామినేషన్లు దాఖలు చేశారు. కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు తన నామినేషన్‌ను గురువారం దాఖలు చేశారు. కృష్ణారావు నామినేషన్ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును క్యాంప్ కార్యాలయంలో కలిసి విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో మూడోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. గులాబీ పార్టీకి ఓటు వేస్తామని ముక్తకంఠంతో ప్రజలు ప్రకటిస్తున్నారని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

నామినేషన్ వేసిన మైనంపల్లి



నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు దగ్గరైనాయని, వాటిని అమలు చేసి ప్రజల కష్టాలు తిస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి విచ్చేసి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతిష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, కొండ గౌడ్ భాస్కర్ సాయినాథ్ గౌడ్ నరేందర్ గౌడ్ మహేందర్ గౌడ్ జలంధర్ రెడ్డి వెంకు నరసింహారెడ్డి జాలయ్య తదితరులు పాల్గొనారు.

నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎన్.రవి కిరణ్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేశ్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఏ పార్టీ తట్టుకోలేదు : కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఏ పార్టీ తట్టుకోలేదని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా రంగారెడ్డి నగర్ డివిజన్ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పాలనపై సంపూర్ణ విశ్వాసంతో ప్రజలు ఉన్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కె.పి. వివేకానంద్‌ను గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమానంగా ఇవ్వాలని అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ బీ బ్లాక్ మహిళ అధ్యక్షురాలిగా సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షురాలిగా గాజులరామారం డివిజన్‌కు చెందిన సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మీ చేతుల ముందుగా నియామక పత్రం గురువారం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలతో పాటు మహిళలకు అన్ని రంగాల్లో సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తుంద న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేసే బాధ్యత మనపై ఉందన్నారు. చైతన్య పున్నారెడ్డి మాట్లాడుతూ తనకు కాంగ్రెస్ పార్టీలో ఈ అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతారని మహిళలోకానికి ఆదర్శంగా నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. తనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



నేరేడ్‌మెట్‌లో ఓ నిరుద్యోగి నూతనంగా ఏర్పాటు చేసుకున్న టీపాయింట్ ను బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య , నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-నేరేడ్‌మేట్

కలెక్టర్‌ను కలిసిన పూర్వ గార్గ్

నవతెలంగాన-సిటిబ్యూరో



శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ పరిశీలన నిమిత్తం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాలకు సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌గా వచ్చిన పూర్వా గార్గ్‌ను గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ (కలెక్టరేట్)కార్యాలయంలో కలిసి, పుష్పగుచ్ఛము అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : నీరుడి శ్రావణ్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మండల పరిధిలోని పూడూరు గ్రామ అధ్యక్షుడు నీరుడి శ్రావణ్ ముదిరాజ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రవణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వేవ్ కొనసాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, కౌలు రైతులకు సైతం రైతుబంధు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జీ.అమరేందర్ రెడ్డి, ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షుడు మహేష్, మైనార్టీ నాయకులు షాదు, అప్సర్, ప్రశాంత్, పోచయ్య, సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన కీసర చౌరస్తా

- కాంగ్రెస్ ర్యాలీకి భారీగా వచ్చిన నేతలు
- మేడ్చల్‌లో ఇక మిగిలింది యుద్ధమే మీరు సిద్ధమా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్
- కీసరగుట్ట రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు
- ఆర్‌డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేత



నవతెలంగాణ-కీసర

కీసర మండల కేంద్రంలో కాంగ్రెస్ జనం...ప్రభంజనంగా మారు మోగింది. కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావడంతో అంబేద్కర్ చౌరస్తా జన సంద్రంగా మారింది. డీజే పాటలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, బతుకమ్మ పాటలుతో మండల కేంద్రం జన జాతరగా మారింది. ఏటూ చూసినా..ఏమి మాట్లాడినా అంతా కాంగ్రెస్ మహిమ అంటూ ప్రజలు చర్చించుకున్నారు.

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ నామినేషన్ వేసేందుకు అంబేద్కర్ విగ్రహం నుంచి కారులో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర నాయకులు నర్సింహ్మారెడ్డి, సింగిరెడ్డి హరి వర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి, రాపోలు రాములు కీసర ఆర్‌డీఓ కార్యాలయానికి బయలు దేరడంతో వేలాదిగా వచ్చిన కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆర్‌డీఓ కార్యాలయంలో మేడ్చల్ ఎన్నికల అధికారి రాజేష్ కుమార్‌గౌడ్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకు ముందు కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.



బీఆర్ఎస్‌ను బొంద పెట్టడానికి ప్రజలు రెడీ అవుతున్నారు : తోటకూర వజ్రేష్ యాదవ్

బీఆర్ఎస్‌ను బొంద పెట్టడానికి ప్రజలు రెడీ అవుతున్నారని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతానికి పట్టిన పీడను వదిలించడానికి, మల్లారెడ్డిని ఇక్కడి నుంచి పంపించడానికి కాంగ్రెస్ నేతలు సమాయత్తం కావాలన్నారు. పేదల భూములు కబ్జాలు చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని తరిమికొట్టే రోజు ఆసన్నమైందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో ఇప్పటకీ డిగ్రీ కళాశాల ఎందుకు తెలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బొడుప్పల్ వర్క్ బోర్డ్‌లో ప్రొహిబిషన్ పెట్టి ప్రజలను ఎందుకు ఇబ్బందులను పెడుతున్నావని మండిపడ్డారు. ఘట్కేసర్‌లో ఫ్లై ఓవర్ పనులు నత్తనడకన నడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాలమ్మినా..పూలమ్మినా..అంటూ జోకర్ మాటలు చెప్పే మల్లారెడ్డిని ఓడించాలన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కీసర గ్రామ అధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

వజ్రేష్ యాదవ్‌కు టీటీడీపీ మద్దతు

వజ్రేష్‌యాదవ్‌కు టీటీడీపీ మేడ్చల్ నియోజకవర్గం నుంచి మద్దతు తెలుపుతున్నట్లు టీడీపీ మేడ్చల్ ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్ తెలిపారు. వజ్రేష్ యాదవ్ నామినేషన్‌కు టీటీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సుంకరి వెంకటేష్, ఘట్కేసర్ మండల పార్టీ ప్రెసిడెంట్ వేముల సంజీవ గౌడ్, జంగారెడ్డి, దమ్మాయిగూడ అధ్యక్షులు కృష్ణారావు, కప్రా అధ్యక్షులు రమణ, ఎంసీపల్లి అధ్యక్షులు భాస్కర్ పటేల్, పోచారం మున్సిపాలిటీ జగన్మోహన్‌రెడ్డి, నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమా శంకర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.



నవంబర్ 30న వేతనంతో కూడిన సెలవు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాన-సిటిబ్యూరో

జిల్లాల్లో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు ఉన్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నవంబ ర్ 30న రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు వేతనంతో కూడిన సెలవును ప్రకటిస్తూ ప్రభుత్వం రాజపత్రాన్ని జారీ చేసిం దని పేర్కొన్నారు. సెలవు దినం కావడంతో మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలలో ఓటర్లు తమ ఓటు వేయాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా వంద శాతం పోలింగ్

ఓటును సద్వినియోగం చేసుకొని 100 శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ గౌతమ్ విజ్ఞప్తి చేశారు. నిర్భయంగా ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ఓటర్లందరూ పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా ఓటు వేయాలన్నారు. నూతన ఓటర్లు ఈ నెల 30న ఓటు వేసి తొలి ఓటు అనుభూతి పొందాలన్నారు. ఓటంను మభ్యపెడ్తూ డబ్బు ,మద్యం పంపిణీ జరిగితే, సి- విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఓటర్లందరికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తామని, నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఓటు వేసేందుకు పోటోతో ఉన్న ఓటరు కార్డ్ లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డ్‌లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఓటర్ ఎపిక్ కార్డు, . ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్, బ్యాంక్, పోస్టఆఫీస్ (ఫోటోతో ఉన్నవి) పాస్ బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, పోటోతో ఉన్న పింఛన్ పత్రం,ఉద్యోగులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన పోటో గుర్తింపు కార్డ్, దివ్యాంగుల గుర్తింపు కార్డ్, చట్ట సభలలో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డ్‌లలో ఏదో ఒక గుర్తింపు కార్డ్ ను తీసుకొని పోలింగ్ స్టేషన్‌కి వచ్చి ఓటు వేయాలన్నారు.

ఐటీ ఉద్యోగుల కోసం అత్యాధునిక జిమ్

- ప్రారంభించిన మంచు మనోజ్, మౌనిక
- డ్యూటీ మధ్యలోనూ వచ్చి జిమ్ చేసుకునే వెసులుబాటు
- బీ ఫిట్ నిర్వాహకుడు రాజశేఖర్ పాపోలు



నవతెలంగాన-సిటిబ్యూరో

నిరంతరం తీవ్రమైన ఒత్తిడి మధ్య ఉద్యోగాలు చేసే ఐటీ ఉద్యోగులు మధ్యలో ఒక్కసారి లేచి కాస్త రిలాక్స్ అయితే వాళ్ల ఉత్పాదకత మరింత పెరుగుతుందని, అలా రిలాక్స్ అయ్యేందుకు వారికి అత్యంత సమీపంలోనే అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేశామని బృహస్పతి టెక్నాలజీస్ ఎండీ రాజశేఖర్ పాపోలు తెలిపారు. నగరంలోని ఐకియా ఎదురుగా అరబిందో టవర్స్‌లో ఏర్పాటు చేసిన అత్యంత ఆధునికమైన బీఫిట్ జిమ్‌ను ప్రముఖ టాలీవుడ్ నటుడు మంచు మనోజ్, మౌనిక దంపతులు గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ "ఈ ఒక్క టవర్స్‌లోనే దాదాపు 20 వేల మంది ఐటీ ఉద్యోగులు పని చేస్తున్నారు. వారితో పాటు చుట్టుపక్కల ఉన్న అనేక కంపెనీలలోనూ చాలామంది పని చేస్తుంటారు. వీరందరికీ అందుబాటులో ఉండేలా 5వేల చదరపు అడుగుల సువిశాల స్థలంలో అత్యాధునిక పరికరాలతో మా జిమ్ ఏర్పాటు చేశాం. గతంలో మొదటిది ఎస్ఆర్ నగర్‌లో ఏర్పాటు చేయగా, ఇది రెండోది. ఇందులో ఎలైట్ సిరీస్‌కు చెందిన అత్యాధునిక పరికరాలన్నీ ఉంటాయి. సెంట్రలైజ్డ్ ఏసీ, మ్యూజిక్ సిస్టం రోజంతా ఉంటాయి. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఏ సమయంలోనైనా రావచ్చు. రెండు షిఫ్టులలో ఆరుగురి చొప్పున ట్రైనర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఒక న్యూట్రిషనిస్టు కూడా ఇక్కడే ఉండి, అవసరమైన ఆహార సూచనలు ఇస్తారు. ఐటీ ఉద్యోగులకు ఎక్కువగా ఒత్తిడి ఉంటుంది, ఒకేచోట కూర్చుని ఎక్కువసేపు పని చేయాల్సి ఉంటుంది. అలాంటివాళ్లు మధ్యలో వచ్చి ఒక గంట సేపు జిమ్ చేసుకున్నా బాగుంటుంది. ఇక్కడ ఏరోబిక్స్, జుంబా కూడా ఉంటాయి. స్టీమ్ బాత్ సదుపాయం కూడా ఉండటంతో.. జిమ్ చేసుకున్న తర్వాత స్టీమ్ బాత్ తీసుకుని, దుస్తులు మార్చుకుని చాలా రిలాక్స్ అయ్యి మళ్లీ ఆఫీసుకు, లేదా ఇంటికి వెళ్లొచ్చు. కొన్ని ఐటీ కార్యాలయాల్లో కూడా జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నా, అక్కడి కంటే ఇక్కడ ప్రొఫెషనల్ ట్రైనర్ల శిక్షణలో.. అత్యాధునిక పరికరాలతో జిమ్ చేయడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయి. దానికితోడు ఒత్తిడి కూడా తగ్గుతుంది. దీన్ని ఐటీ ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాం" అని చెప్పారు.

ఉద్యమ ఆకాంక్షల సాధనకే కాంగ్రెస్‌కు మద్దతు



- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఉద్యమ ఆకాంక్షల సాధన కోసమే కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం ఆయన నివాసంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ జనసమితి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ.. ప్రజలందరి ఉమ్మడి పోరాటాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో రాజ్యాంగ విలువలను తుంగలోతొక్కి ఒకే కుటుంబ జాగీర్‌గా పాలన చేస్తోందన్నారు. అందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం , ఉపాధి, కుటీర పరిశ్రమల ఎదుగుదలకు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న, సన్న రైతుల ఆదాయ భద్రత సాధించుట, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, తెలంగాణ అమర వీరులకు సహాయాన్ని అందించడం కోసం సోనియాగాంధీకి, కాంగ్రెస్ పార్టీకి జనసమితి మద్దతుగా నిస్తుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దయాకర్, రాష్ట్ర నాయకులు లక్ష్మా రెడ్డి, మేడ్చల్ జిల్లా నాయ కురాలు గీతాంజలి, రాజు ముది రాజ్, రెడ్డిపల్లి శ్రీనివాస్, అవినాష్, శ్రీనివాస్, వెంకటాచారి, లక్ష్మణ్, సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

మల్లారెడ్డి గెలుపు కోసం భద్రారెడ్డి చండీయాగం



నవతెలంగాణ-ఘట్కేసర్

మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి అమ్మవారి ఆలయంలో సీఎంఆర్ హెల్త్ సిటీ చైర్మెన్ భద్రారెడ్డి గురువారం చండీయాగం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేష్, ప్రధాన కార్యదర్శి శేఖర్, కౌన్సిలర్స్ ధనలక్ష్మీ, కాశయ్య, రాజశేఖర్, సాయిరెడ్డి, లక్ష్మీ, శ్రీలత బుచ్చిరెడ్డి, మమత, నాయకులు బాల్‌రెడ్డి, నరసింహ, సత్తిరెడ్డి, జితేందర్ నాయక్, రాజేష్, ప్రశాంత్, చక్రపాని, రాజేశ్వర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, యాదగిరి, పెంటయ్య, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బండారికి స్వాగతం పలికిన మల్లాపూర్ డివిజన్ నేతలు



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మల్లాపూర్ మెయిన్ రోడ్డు, శివ హోటల్ వద్ద మల్లాపూర్ డివిజన్ తరపున కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కార్యకర్తలు స్వాగతం పలికారు.

గడప గడపకూ బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్ కాలనీలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ సైన్యంతో కలిసి గురువారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళ మంగళ హారతులతో స్వాగతం పలికి వీర తిలకాలు దిద్ది దీవించారు. బండారి లక్ష్మారెడ్డికి వెళ్తున్న దారి పొడవునా టపాసులు పేలుస్తూ, డప్పు చప్పుళ్లతో జై కేసీఆర్, జై బీఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు. మ్యానిఫెస్టో ప్లకార్డుల ప్రదర్శిస్తూ చర్లపల్లి ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. ఓటర్లకు బండారి లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ చర్లపల్లి డివిజన్ బాధ్యత తనదేనని హామీనిచ్చారు. ఎమ్మెల్యే కాకుండానే ఉప్పల్‌కు 100 పడకల ఆస్పత్రి తీసుకొచ్చానన్నారు.ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు డప్పు గిరి, బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, మహేష్ గౌడ్, సత్తి రెడ్డి, రాజేష్ వంశరాజ్, ఎంకిరాళ్ల నర్సింహా, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందముల పరమేశ్వర్‌రెడ్డి నామినేషన్



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి వేలాది మంది కార్యకర్తలతో బైక్‌పై ర్యాలీగా వెళ్లి గురువారం నామినేషన్ వేశారు. అంతకుముందు సతీసమేతంగా రామచంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్ని డివిజన్ల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, అనుచరగణంతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. పరమేశ్వర్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో తెలంగాణ జన సమితి అధినేత ప్రొ. కోదండరాం, సీపీఐ నేతలు పాల్గొన్నారు. ఉప్పల్ చౌరస్తాలో ఉన్న రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందనడానికి, ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురబోతుందడానికి నిదర్శనం నామినేషన్‌కు వేలాదిగా ప్రజలు రావడమేనని పరమేశ్వర్‌రెడ్డి అన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన బండారి లక్ష్మారెడ్డి





నవతెలంగాణ-కాప్రా-ఉప్పల్

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు సైనిక్‌పురి చౌరస్తాలోని జ్యోతి రావుపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాధిక చౌరస్తా, ఈసీఐఎల్, మల్లాపూర్, నాచారం వైజయంతి సినిమా హాల్, ఎన్జీఆర్ఐ, పిస్తా హౌస్ మీదుగా నామినేషన్ వేయడానికి వెళ్తున్న బండారి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలతో, శాలువాలతో సత్కరించారు. ఆడపడుచులు మంగళహారతులతో దీవించి దారి పొడువునా స్వాగతం పలికారు. అనంతరం ఉప్పల్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. ఉప్పల్‌లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మె ల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరే టర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఉపాధ్యక్షులు, ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ముగించారు.

ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- 6 గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు బ్రహ్మరథం
- రూ.400 కోట్లతో టికెట్ కొనుక్కున్న వారు గెలుస్తారా?
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్



ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఉప్పల్ అభ్యర్థి మంద ముల పరమేశ్వం రెడ్డి అన్నారు. గురువారం కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి నామి నేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల తిరగబడుతున్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాజ్యం కావాలం టూ ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రూ.400 కోట్లతో టికెట్ కొనుక్కున్నాడని, టికెట్ కొనుక్కున్న వ్యక్తులు ప్రజలు ఎలా ఆశీర్వదిస్తారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ దళితబంధు, బీసీబంధు పథకాలు వారి కార్యకర్తలకే అందాయ ని విమర్శించారు. ఉప్పల్, కాప్రాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.కార్యక్రమంలో నాయకులు ఆగిరెడ్డి, కృష్ణ, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్స్ మెచువల్లీ ఐడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కుషాయిగూడ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వకేట్స్ మెచువల్లీ ఐడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ హైదరాబాద్‌ను గురువారం ప్రారంభించారు. గతంలో బార్ అసోసియేషన్‌లోనే ఒక పక్కన దీని కార్యకలాపాలు జరిగేవి. అయితే లోపల ఇరుకుగా ఉండడంతో బార్ అసోసియేషన్ ఎదురుగా ఒక గదిని ఏర్పాటు చేసి అందులోనే కార్యకలాపాలు నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి కుషాయిగూడ జిల్లా జడ్జి బీ. ఆర్. మధుసూదన్ రావు, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఆర్. రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ బాడీ సొసైటీ డైరెక్టర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు నాంది

- ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ నాయకులకే గ్యారంటీ లేదు
- గ్యారంటీ పథకాలకు గ్యారంటీ ఉందా?

నవతెలంగాణ-ఉప్పల్



సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు నాంది పలుకుతాయని ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం చిల్కానగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన మన బస్తీ.. మన బీ ఎల్ఆర్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమం ఎన్నో పథకాలను ప్రారంభించారని తెలిపారు. ప్రతీ బస్తీలో సీసీరోడ్లు, డ్రయినేజీ, విద్యుదీకరణ, బస్తీ దవాఖానాల ఏర్పాటు, మన బస్తీ మన బడి లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకే గ్యారంటీ లేదని, ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉండబోదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పల్లె నర్సింగ్ ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ నామినేషన్‌కు వెళ్లిన నాయకులు



నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా గురువారం వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు చింతపంటి పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు భారీగా వెళ్లారు. ఈ సందర్భంగా పరమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. మేడ్చల్ ఎమ్మెల్యేగా తోటకూర వజ్రేస్ యాదవ్ గెలవడం ఖాయమన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వెళ్లిన వారిలో శివ, రాజు, చంటి శ్రీధర్, బాలరాజు, వంశీ, ఉపేందర్, పరమేష్, బాలరాజు, సురేష్, మల్లికార్జున్, ఉదయ్, విష్ణు, మహి, వెంకటేష్, విష్ణు, బిట్టు, శివ, బాల, వెంకటేష్, పెంటయ, సాయి, వంశీ, సుతారి అనిల్, నాగరాజు, వెంకటేష్, చంటి, శివ, వినోద్, సత్తయ్య శివ, శ్రావణ్, శ్రవణుమార్, మహేష్, సత్తయ్య, చింటు, జంగయ్య, పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE.CUM XIII ADDL.METROPOLITIAN MAGISTRATE, CYBERABAD AT : RAJENDRANAGAR
O.S.NO.486 OF 2023

Between:
Cheripally Venkatesh & another .....Plaintiffs
AND
1.The Thasildar, Rajendranagar Mandal, Ranga Reddy District, State of Telangana
2.All Concerned .....Defendants

Pls take Notice,
It is submitted that I have filed the above suit for declaration of legal status of heirs of Late Cheripally Nagabhushanam S/o.Late Mallaiah against All concerned (Defendant No.2) the said suit is posted for Your appearance on **14-12-2023** at 10:30 A.M. If you (All Concerned) don't appear in persons's or through Your Advocate on the said Date. the case will be heard and determined in your absence

(BY THE ORDER OF COURT)
P.HARI PRASAD REDDY
ADVOCATE
Off: H.No.4-6-97, Rambagh, Attapur, Rajendranagar, Hyd-T.S.
Cell: 8019500540

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Habsiguda Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT. KANCHUGANTLA NIRMALA W/O SRI K.NARSIMHA** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of the Open Place admeasuring 80-00 Square Yards or 66-88 Square Meters in survey No.280 Part, situated at Thurkapally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District and bounded by: NORTH Open Plot of MD.Fayeem SOUTH 10,-0" Wide Road EAST House of K.Narsimha WEST Open Place of MD.Nayeem, security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

K NAGA SRI VALLI
ADVOCATE
HIG II Block No..8, Flat no. 5 SIRI Baghlingampally, Hyderabad500044
Mobile: 9395375845

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE.CUM-XI ADDL.METRO-POLITIAN MAGISTRATE, CYBERABAD AT : RAJENDRANAGAR
O.S.NO. 584 OF 2023

Between:
Smt.Kandapuram Manemma & 3 others .....Plaintiffs
AND
1.The Thasildar, Shamshabad Mandal, Ranga Reddy District, State of Telangana
2.All Concerned .....Defendants

Pls take Notice,
It is submitted that I have filed the above suit for declaration of legal status of heirs of Late Kondapuram Ram Reddy S/o.Late Penta Reddy against All concerned (Defendant No.2) the said suit is posted for Your appearance on **06-12-2023** at 10:30 A.M. If you (All Concerned) don't appear in persons's or through Your Advocate on the said Date. the case will be heard and determined in your absence

(BY THE ORDER OF COURT)
P.HARI PRASAD REDDY
ADVOCATE
Off:H.No.4-6-97, Rambagh, Attapur, Rajendranagar, Hyd-T.S.
Cell: 8019500540

NOTICE
IN THE COURT OF HON'BLE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS: AT SECUNDDERABAD

I.A. No. 159 of 2023
IN
I.A.NO. 2294 of 2022
IN
OS No.2 of 1967

Between:-
K.Narasimha Rao (Deceased per LR K.Vidyasagar, Respondent No.2) and others ...PETITIONERS
And
K.Srinivasa Rao (Deceased per) and others ...RESPONDENTS

To
K. Visweswar Rao
S/o. Srinivasa Rao, H.No.3-3-832, 1st Floor, Behind, A.N.Cards, Near Dargah General Bazar, Secunderabad-03

WHEREAS the above named Petitioners has filed under order 1 rule 10 of CPC R/W order 22 Rule 10 of CPC, R/w Rule 28 of Civil Rule Of Practice and Section 151 of CPC, in the above Suit vide O.S.No. 2 of 1967 before this Hon'ble Court against the Respondents above mentioned.
Take notice that the above matter is posted to 01-12-2023 for your appearance and you are directed to appear before the court on the said date at 10.30 AM either in person or through an advocate. Take notice that in default of your appearance on the day above mentioned, the original petition will be heard and decided in your absence.

BY ORDER OF THE COURT
(T. SURYAKIRAN) ADVOCATE
Plot No.54, Road No. 4, TMC, Mahindra Hills, Secunderabad - 500 026
Ph: 99490 60608

Form No.2
SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 1 & 5)
IN THE COURT OF HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT : HYDERABAD
O.S. No.150 OF 2023

Between:-
The Indigenous Churches in India Trust ... Plaintiffs
AND
Mr.Ragi Veerachari and 7 others ... Defendants

To,
1) Mr.S.Pushparaj @ David, S/o.Subramanyam, Aged 35 yrs, R/o.Zion Prayer House, Plot No.76 & 77, NGO Colony, Vanasthalipuram, Ranga Reddy District-500 070, Telangana. ...Defendant No.3
2) Mr.K.Varun,S/o.Yellamandaiah, Aged about 40 yrs, Occ: Driver R/o.Flat No.36, 5th Floor, B Block, Tirumala Apartment, Gandhi Nagar, Musheerabad, Hyderabad – 500 020, Telangana. ....Defendant No.5

WHEREAS the Plaintiffs has instituted suit for Perpetual Injunction against you for the Suit Schedule Properties and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **23rd day of November, 2023** at 10.30 O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defence and to produce the said day all documents in anybody's possession or power upon which you base your defence. Take notice that in default of your appearance and to file your written statement within 30 days, the suit will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//
M/s.N.VENKATESWARA RAO
Advocate
501, Doyen Chambers, Beside Sarathi Studios, Ameerpet, Hyderabad-500 073 Telangana State. Ph.9912111249

NOTICE
IN THE COURT OF HON'BLE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS: AT SECUNDERABAD

I.A. No. 158 of 2023
IN
I.A.NO. 2294 of 2022
IN
OS No. 2 of 1967

Between:-
K.Narasimha Rao (Deceased per LR K.Vidyasagar, Respondent No.2) and others ...PETITIONERS
And
K.Srinivasa Rao (Deceased per) and others ...RESPONDENTS

To
1. K. Visweswar Rao
S/o. Srinivasa Rao, H.No.3-3-832, 1st Floor, Behind A.N.Cards, Near Dargah General Bazar, Secunderabad-03

WHEREAS the above named Petitioners has filed U/S 151 of CPC, in the above Suit vide O.S.No. 2 of 1967 before this Hon'ble Court against the Respondents above mentioned.
Take notice that the above matter is posted to 1.12.2023 for your appearance and you are directed to appear before the court on the said date at 10.30 AM either in person or through an advocate. Take notice that in default of your appearance on the day above mentioned, the original petition will be heard and decided in your absence.

BY ORDER OF THE COURT
(T. SURYAKIRAN) ADVOCATE
Plot No.54, Road No. 4, TMC, Mahindra Hills, Secunderabad - 500 026
Ph: 99490 60608

IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE COURT,YADADRI-BHUVANAGIRI DISTRICT AT: BHUVANAGIRI
O.S.NO. 36 Of 2020

Between:
Surkanti Mounika .....Plaintiff
AND
Kandadi Narsimha Reddy @ Narsi Reddy and others .....Defendants

To,
1) (D-6) K.Dhananjaiah S/o K.Gopaiah, Aged about 65 years, Occ:Retired, R/o H.No.4-1-85/3, Bhavani Nagar, Nacharam, Hyd
2)(D-18) Alwa Buchamma D/o.Late A.Ramulaiah W/o.G.Prathap Reddy Aged about 60 years, Occ: Agriculture,R/o.Aushapur village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
3) (D-19 Alwa Jayamma D/o.Late A.Ramulaiah, W/o.Ram Reddy. Aged about 59 years, Occ: Agri culture,R/o.Rampally Village, Keesara Mandal,Medchal-Malkajgiri District.
4) (D-27 P.Bhaskar Reddy S/o P.Chandra Reddy,Aged about 58 years, Occ: Business,R/o H.No. 1-10-27/34/A-1, Prakash Nagar, Begumpet, Hyderabad-16.

Whereas the above named plaintiff has filed Suit for partition and separate possession against you. The above suit is posted to **20-11-2023** for your appearance. You are hereby summoned to appear in person or through your pleader with your defence if any at 10.30 a.m. on the above said date before this Hon'ble Court, failing which the suit will be heard and decided in ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/
J.SRINIVAS REDDY, M.RAMA DASU, ADVOCATES.
Address for service
o/o G 1, Raga Residency, 7th cross, Road No.3, Rock Town Colony, Mansoorabad, Hyderabad-68, Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, C.C.C. AT: HYDERABAD.
OS.NO. 4493 of 2023.

Between:-
1. Hameed Shabana W/o. Late Kazim Ali, A/a. 56 years, Occ: Household, R/o. H.No.20-3-1059/6A, Shah gunj, Rohella Masjid, Bahadurpura, Hyderabad, T.S.
2. Afreen Anjum D/o. Late Kazim Ali, A/a. 22 years, Occ: Student, R/o. H.No.20-5-137 to 144, Shah Ali Banda, Charminar, Hyderabad, T.S. .....Plaintiff's
AND
The Tahsildar & All Concerned .....Defendants

To,
All Concerned .....Defendants

The above named plaintiff's filed the above suit for the relief of declaring the palintiff's as the only legal heirs of decesed Late Kazim Ali as such anybody has got any Objection or claim may appear before the Hon'ble Court on **20/11/2023 at 10.30 am** either in person or through pleader, otherwise the matter will be decide according to law.

//BY ORDER OF COURT//
ADVOCATE
M/S. MIRZA SULEMAN BAIG ADVOCATE AND ASSOCIATES
#No. 12, 3rd FLOOR, Sanali Mall, Opp: Chermas, ABIDS, HYDERABAD, CELL: 9440732060

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CUM VI ADDL MM, AT UPPAL, LB NAGAR
in
O.S.No. 940 of 2022

Between:-
SLB ENGINNERS PVT.LTD. A Company incorporated under the Companies Act, Having its Regd.Office at Sy.No.315, Rampally, Near Cherlapally, Ghatkesar Mandal, Ranga Reddy Dist. .....PLAINTIFF
And
M/s. SHANKARA BUILDING PRODUCTS LTD Rep. by its Authorized Signatory Sy.No.96,N.H-7, Kompally, R.R District -500 014. .....DEFENDANT

To
M/s. SHANKARA BUILDING PRODUCTS LTD Rep. by its Authorized Signatory, Sy.No.96,N.H-7, Kompally, R.R District -500 014.

Please Take Notice that the above said plaintiff had filed a suit against you. The Hon'ble court had posted the above matter which is listed on **13-12-2023 at 10:30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
G S JAGANNATH, K NAGA SANTOSH ADVOCATES
Plot No.7, Venkat Sai Nagar, Peerzadiguda, Uppal-98, 8247253245 / 9885279055

NOTICE
IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S. No. 715 OF 2022

Between:-
Mrs. Monika Bansal and another ....Plaintiff
AND
Mandal Revenue Officer and another ......Defendants

To,
All Concerned
Please take notice that the above said O.S. has been filed by the Plaintiffs seeking Declaration of Legal Heir of Late Sunil Kumar Agarwal The Hon'ble Court has posted the above said matter on 15.11.2023 for your appearance, if any. Please appear at 10:30 A.M. before the above mentioned court on **15.11.2023** with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/- Ashish Samat-Advocates
HNo. 1-8-54/1/1, 2nd Floor, Above Pharma Plus, Beside Sindhi Co-operative Bank, Secunderabad 500003
Ph +919885085951

BEFORE THE FAMILY COURT JUDGE, AT:SECUNDERABAD
O.P.NO. 161 OF 2023

Between:
VIMLA DEVI JANGID .... Petitioner
And
PAPPURAM JANGID ... Respondent

NOTICE

To
PAPPURAM JANGID, son of Umaram Jangid, aged about 47 years, Occupation: Business, resident of Balaji Ramdev Dabha, Dichpally, Nizamabad-503164 (Aadhar No. 2380 8497 9232) (Phone: 9701808013) ... Respondents

Please take notice that the above referred Family Court O.P. is filed by my client VIMLA DEVI JANGID against you for grant of decree of divorce by dissolving the marriage between my client and you which was solemnized on 01.01.1986 according to the Hindu Rights at Customs. The said Family O.P. is posted for your appearance on 14.12.2023 at 10.30 a.m. before the Hon'ble Family Court Judge, City Civil Court at Secunderabad. Therefore, kindly appear on the said date and time before the Hon'ble Court, either in person or through a duly appointed advocate. Failing to do so, the matter would be preceded ex-parte.
Hence this notice

(By the order of Hon'ble Family Court Judge, City Civil Court at Secunderabad)
MAHMOOD & CO. ADVOCATES
No.1-7-347 to 349, 2nd Floor, Suite 'A' Mahmood Chenoy Complex, Secunderabad-500003
Phone: 040-27843679

IN THE COURT OF THE CHIEF JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD
I.A. No. 3580 of 2023
IN
A.S.S.R. No. 12487 of 2023
IN
O.P. No. 1077 of 2018

Between:
J.K.Mallesh Mudiraj .....Petitioner/Plaintiff
AND
1.IDBI BANK LTD., Reg.Off.at IDBI Tower, Hyderabad Retail Asset Centre.
2.S.K.JAGADESH, S/o.Late Mahender. .....Respondents/Defendents

To
1.S.K.JAGADESH, S/o.Late Mahender, R/o.H.No.8-2-269/19/305, Indira Nagar, Road.No.2, Banjara Hills, Hyderabad-500 033. AND S.K.JAGADESH, Asst. Manager (Cash & Accounts), State Bank of India, B.H.E.L.R&D Complex, Ferozguda, Hyderabad AND S.K.JAGADESH, S/o.Late Mahender, Q.No.41-D, B.H.E.L. Township, Ramachandrapuram.

Take notice that the above named Petitioner/Plaintiff has filed the above I.A. against you and the said case is posted to **21-11-2023** for your appearance at **10.30.A.M** either in person or through an Advocate, duly instructed by you, otherwise the matter will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
P.V.RAMANA MURTY
ADVOCATE,
Mansoorabad, LB.Nagar, Hyderabad. Mobile: 9391008850

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN, MACT CUM CHIEF JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD
M.V.O.P. No.: 1055 OF 2023

BETWEEN:
G.R.Nimrith Bhusan .....Petitioner
AND
Kakoli Biswas & 2 others .....Respondents

To,
1.Kakoli Biswas,S/o.Kakoli Tanmoy Dhar, A/a:Major, Occ:Owner of Hero Electric bike bearing No.TS09FTTR7368, R/o.C/No ABI 78, P.NO.01, Trimulagiri, Sec'bad, Hyderabad. ...(R-1)

NOTICE

Whereas the above petitioner has filed petition for compensation injurers under Motor vehicle Act against Kakoli Biswas & others. The said case is posted on **30-11-2023** for your appearance and counter before the above said Hon'ble court at **10:30 AM.** if failed to appear on that day either in person or through advocate before the said court the matter will be heard exparte.

(BY ORDER OF THE COURT)
sd/-
SRI. DASARI BABU RAO, ADVOCATE,
Off.At.17-1-382/R/41, T.S.R.T.C. Officer's Colony, Champapet, Hyderabad-500079
Counsel for Petitioner.
Mobile : 98480 77533

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

'సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుందాం'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

కారు గుర్తుకు ఓటు వేసి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుందామని మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 14వ డివిజన్ మల్లాపూర్, సుల్తాన్ పూర్, గ్రామంలో మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, నాయకులు జేనిగ శ్రీనివాస్ యాదవ్, పెద్దయ్య యాదవ్ లు కలిసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ మల్లాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పి.వెంకట్ రెడ్డి, సుధాకర్, వివిధ కాలనీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

420లను అసెంబ్లీకి పంపిస్తే..ఎల్బీనగర్‌ను అమ్మేస్తారు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

420లను గెలిపించి, అసెంబ్లీకి పంపిస్తే..ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అమ్మివేస్తారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులపై 420 కేసులు ఉన్నాయని ఆరోపించారు. ఎల్బీనగర్ ప్రజలకు 420లు కావాలా.. అభివృద్ధి చేసే వాళ్లు కావాలో తెలుసుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి..మూడోసారి



కేసీఆర్‌ను సీఎంగా, ఎల్బీనగర్ నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కొత్త వాళ్ల వలన ఎల్బీనగర్ కు ఒరిగేది ఏమీ లేదన్నారు. అవగాహన లేని వాళ్ళు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని ప్రత్యర్థులను విమర్శించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంపైన తనకున్న ప్రేమ మరెవ్వరికీ ఉండదని అన్నారు. నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ, ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత రామ్మోహన్ గౌడ్, ఈశ్వరమ్మయాదవ్, ఆదాల రమేష్, కొప్పుల విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మధుయాష్కీ గౌడ్ నామినేషన్



నవతెలంగాణ - వనస్థలిపురం / ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ గురువారం తన తల్లి సులోచన ఆశీస్సులు తీసుకొని కొత్తపేట్ లోని ప్రసన్న మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత తన నామినేషన్ పత్రాలను ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలను రెచ్చగొడుతూ భరోసా పేరుతో బతుకులను బీఆర్ఎస్ ఆగం చేస్తుందన్నారు. నేను పక్కా లోకల్..లోకల్, నాన్ లోకల్ పేరుతో ప్రజలను విభజించి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి, పిల్లల భవిష్యత్ కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్, తీన్మార్ మల్లన్న, న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'మా స్కూల్లో చదువు, క్రీడలు సమానంగా ఉంటాయి'



నవతెలంగాణ - హయత్ నగర్

తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు సైతం సమానంగా అవకాశాలు కల్పిస్తామని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పాంచలిదాస్ గుప్తా దాస్ సాహు అన్నారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూగత నెలలో చైనాలో నిర్వహించిన 16వ ఏషియన్ ఛాంపియన్ షిప్ లో ఇదే పాఠశాలలో చదువుతున్న టంగుటూరి నందిత సిల్వర్ మెడల్, అదేవిధంగా 19వ ఏషియన్ ఛాంపియన్ షిప్ లో బ్రోన్జ్ మెడల్ సాధించిందని తెలిపారు. అనంతరం స్కూల్ నిర్వాహకులు విజేతగా నిలిచిన బాలికను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సందీప్, విష్ణు వర్ధన్, కోచ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాదిగ' పోరాట సమితి మద్దతు



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తుందని అధ్యక్షుడు మేడి పాపన్న అన్నారు. అందులో భాగంగా ఎల్బీనగర్‌లోని సీతార హోటల్లో ఎల్బీనగర్ అధ్యక్షుడు పంతం ఉపేందర్ ఆధ్వర్యంలో గురువారం ఎల్బీనగర్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో సమస్యలతో పాటు ఒక వెయ్యి గజాలలో మాదిగల సంక్షేమ భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్య దర్శి జేడి నరసింహ, ఆకారపు రుకమ్మ, ఏసోబు, జయన్న, మొండికత్తి ఎల్లయ్య, రామ స్వామి, సంజన, అశోక్, మహేష్, దేవుని నరసింహ, కురుపాటి జగదీష్, నరసింహ, సైదులు, నాగన్న, ఇరువురవి, బరిగల రామకృష్ణ, శంకర్, శ్రీనివాస్, జైపాల్, లక్ష్మయ్య, రామకృష్ణ, వెంకన్న, బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



నవతెలంగాణ - నాగోల్

గంజాయి చాక్లెట్లు సేకరించి, విక్రయిస్తున్న బీహార్‌కు చెందిన వ్యక్తిని ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, నాగోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 350గ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బీహార్‌కు చెందిన దీపక్ కుమార్ నాగోలు పరిధిలోని వివిధ ప్రాంతాలలో గంజాయి చాక్లెట్లు సేకరించి..పేదలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, నాగోల్ పోలీసులు బుధవారం రాత్రి నాగోలు ప్రాంతంలో దీపక్ కుమార్ ను పట్టుకుని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లోకి అరవింద్ కుమార్



నవతెలంగాణ - ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆకుల అరవింద్ కుమార్, శ్యామల శైలజ రెడ్డి గురువారం ఆ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్ నిర్మలా రెడ్డి, పాపి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

' విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి'



నవతెలంగాణ - తుర్కయంజాల్

మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కొండ్ర పురుషోత్తం కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంజాపూర్‌లో ఆయన ఆధ్వర్యంలో గురువారం మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరుకానున్నట్టు తెలిపారు. దశాబ్దాలుగా మాదిగ, ఉపకులాల ఆకాంక్ష తరతరాలుగా అన్యాయానికి గురైందన్నారు. కోట్లాది మంది మాదిగ, ఉపకులాల ఆవేదన, 30 ఏళ్ల ఉద్యమ సంకల్పానికి గుర్తుగా మన ఐక్యతను, పట్టుదలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు లక్షలాదిగా తరలి వచ్చి ప్రదర్శిద్దామని పిలుపునిచ్చారు. నవంబరు 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే విశ్వరూప మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చిగళ్ల రమేష్, మల్లెల ప్రేమ్ సాయి, వర్షిగల బాబు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జి కొమ్ము మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అబ్దుల్లాపూర్ మెట్ ఇంచార్జి కొంగరి రవి మాదిగ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జి పంది సతీష్ మాదిగ, కో ఇంచార్జి సిద్దాపురం శ్రీకాంత్ మాదిగ, మల్లెల రఘు, మల్లెల సాయిలు, మల్లెల రాజయ్య, కొమ్మని దర్శన్, మేతరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'మలక్‌పేట్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం'



నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మార్నింగ్ వాక్‌లో భాగంగా వాణి పార్క్ లోని కాలనీ వాసులతో ముచ్చటించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ అధ్యక్షులు ఎండి షకీల్, నాయకులు బాబు, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, ఎండీ జాఫర్, మహిళా నాయకురాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | నవంబర్ 10 2023 | www.navatelangana.com

11న మహర్షి వాల్మీకి జయంతి

నవతెలంగాణ-కల్చరల్

మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహణలో రామాయణ మహా కావ్యకర్త మహర్షి వాల్మీకి జయంతి ఈ నెల 11న శనివారం శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు నాగ రాజు,డాక్టర్ వీ.ఎస్.రావు తలారి శంకర్,రవీంద్ర బాబు విలేకరులకు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రముఖ గాయకుడు శరత్ చంద్ర చే రామాయణ ఆధారిత సినీ గీత గానం,రత్న శ్రీ, సాంబి రెడ్డి లచే చింతామణి నాటకం లోని చింతామణి భవానీ శంకరం దృశ్యము ప్రదర్శన, వాల్మీకి పై కవి సమ్మేళనం ఉంటాయన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై వివిధ రంగాల ప్రతిభావంతులను సత్కరిస్తారు

ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా

రూ. 3,53,65,450 నగదు సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా గురువారం రూ. 2,00,000 నగదును సీజ్ చేయగా ఇప్పటివరకు రూ. 3,53,65,450 నగదును సీజ్ చేశారు. పోలీస్ అథారటీ ద్వారా రూ. 4,36,218 సీజ్ చేయగా ఇప్పటివరకు రూ. 48,94,06, 551 నగదును సీజ్ చేశారు. ఎఫ్.ఐ.ఆర్‌లు 20 నమోదు కాగా ఇప్పటి వరకు 648 నమోదు చేశారు.

లా అండ్ ఆర్డర్ కింద లైసెన్స్ ఆయుధాలను గురువారం 1 సేకరించగా ఇప్పటి వరకు 4,562 ఆయుధాలను సేకరించడం జరిగింది. సి.ఆర్.పి సి 33 నమోదు కాగా ఇప్పటి వరకు 972 కేసులు నమోదయ్యాయి. నేడు 87 బైండోవర్ చేయగా ఇప్పటి వరకు 2,570 బైండోవర్ చేయడం జరిగింది. నక్కాస్ ఆపరేషన్ 101 ఇప్పటి వరకు 2,528 నక్కాస్ ఆపరేషన్స్ చేశారు. గురువారం నాన్ బెయిలబుల్ వారంట్ 31 నమోదు కాగా ఇప్పటి వరకు 2141 నాన్ బెయిలబుల్ వారంట్‌లను నమోదు చేశారు.

ఎం.సి.సి కింద పబ్లిక్ ప్రాపర్టీస్‌లో గురువారం 53 వాల్ రైటింగ్ లను తొలగించగా మొత్తం 5,651 వాల్ రైటింగ్ తొలగించారు. గురువారం 913 పోస్టర్లు తొలగించగా ఇప్పటి వరకు 85,186 పోస్టర్ తొలగించారు. 224 బ్యానర్‌లు తొలగించగా మొత్తం 29,607 బ్యానర్‌లు తొలగించడం జరిగింది. గురువారం 966 విగ్రహాల మూసివేయగా మొత్తం 91,768 చేపట్టారు.

ప్రయివేటు ప్రాపర్టీలలో 2 గురువారం 147 పోస్టర్లను తొలగించగా ఇప్పటి వరకు 21,353 పోస్టర్లను తొలగించారు. గురువారం 20 బ్యానర్లు తొలగించగా ఇప్పటి వరకు 5,275 తొలగించడం జరిగింది. గురువారం 147 విగ్రహాల మూసివేయగా మొత్తం 22,701 చేపట్టారు.

అనుమతి లేకుండా గురువారం 8 సమావేశాలు నిర్వహించగా ఇప్పటి వరకు మొత్తం 40 అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం జరిగింది.

ఎక్సైజ్ శాఖ ద్వారా బుధ వారం 219 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేయడమైనది.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద 9 కేసులు నమోదు కాగా, మలక్ పేట్ 4 యకత్‌పురా-1, ఖైరతాబాద్ -2, అంబర్‌పేట్-1 నాంపల్లి -1 సంబంధిత పార్టీ ప్రతినిధులపై కేసులు నమోదుకు చర్యలు తీసుకున్నారు.

రౌడీ షీటర్ల ఇలాకాలో పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

నమోదవుతాయని, అనవసరంగా ఇబ్బందుల్లో పడ్తారని వివరించారు. మీ వాళ్లను చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నేరస్తుల కుటుంబసభ్యులకు నచ్చజెప్పారు. ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు, తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7గంటల వరకు నగర కమిషనరేట్‌లోని వివిధ ప్రాంతాల్లో దాదాపు 100మంది కుటుంబాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సీఐలు, స్థానిక పోలీస్ అధికారులు సాయుధ బలగాలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడు

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డాక్టర్ రామిడి మధుకర్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

బీఆర్ఎస్ పార్టీలో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా గెలుపే లక్ష్యంగా పని చేస్తారని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డాక్టర్ రామిడి మధుకర్ రెడ్డి అన్నారు. మూఢుచింతలపల్లి మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మరన్నారు. వారు ఓడిపోతామనే భయంతోనే రాకంకాల పన్నాగాలు పన్నుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఓ ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న గులాబీ దళం ఎంతో బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ పడనున్న అభ్యర్థులకు డిపాజిట్ కుడా రాదని మధుకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నందా రెడ్డీ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ , ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంసీపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనీల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జాము రవి, సొసైటీ వైస్ చైర్మెన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్లు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-శామీర్ పేట

తుంకుంట మున్సిపల్ ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ ఎంపీపీ వల్లపు లక్ష్మీనారాయణ కాంగ్రెస్‌లో చేరారు. మండల కేంద్రం శామీర్ పేటలో గురువారం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్‌ల సమక్షంలో ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణతో పాటు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో ఉప్పర్ పల్లి మాజీ సర్పంచ్ వి. రాంచందర్ ముదిరాజ్, ఫిషరీష్ సొసైటీ చైర్మెన్ కె. రాము, మాజీ వార్డు సభ్యులు నర్సింహా గౌడ్, మైనబోయిన రామకృష్ణ, నాయకులు పెంటని జహంగీర్ బాబు, అంజిరెడ్డి, బ్రహ్మాచారి, బాలకృష్ణ, శివ తదితరులు ఉన్నారు. అదేవిదంగా పొన్నాల గ్రామానికి చెందిన సత్యనారాయణ గౌడ్ ఉన్నారు. కాగా వారికీ సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

లెక్క చూపని రూ. 45 లక్షలు సీజ్..

నవతెలంగాణ - బంజారా హిల్స్...

వెస్ట్ జోన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పోలీసులకు అందిన ముందస్తు సమాచారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా లెక్క చూపని సుమారు రూ. 45 లక్షలు పట్టుకొని సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.



స్కానింగ్ కోసం వేస్తే.. బంగారు గొలుసు మాయం..

నవతెలంగాణ - బంజారా హిల్స్...

పంజాగుట్టలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రయివేటు ఆస్పత్రిల ఓ మహిళ బుధవారం వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అల్ట్రాస్కాన్‌లో ఆభరణాలు ఉండకూడదని తెలపడంతో బ్యాగులో పెట్టింది. ఆ బంగారం మాయమవడంతో ఐదు తులాల చైన్ కనిపించడం లేదని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

అభివృద్ధి చేశా..మరోసారి ఆశీర్వదించండి..



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గానికి రూ.వేలకోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని, ఈ ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదించి..అవకాశం కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఆయా చోట్ల ఆర్యవైశ్యుల ఆత్మగౌరవ భవనాలకు పెద్ద ఎత్తున స్థలాలు, నిధులు ఇచ్చినట్లు తెలిపారు. జల్‌పల్లిలో 500 గజాలు, రూ.10 లక్షలు, కందుకూరులో 100 గజాలు రూ.5 లక్షలు, మహేశ్వరంలో 400 గజాలు రూ.పది లక్షలు, బడంగ్‌పేట్‌లో 300 గజాలు రూ.10 లక్షలు కేటాయించినట్లు వివరించారు. ఓసిల్లోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మానవీయ కోణంతో ఆలోచించి అనేక పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టి.. వ్యవసాయాన్ని పండువగా మార్చారని కొనియాడారు. మరల అధికారంలోకి వస్తే రైతు బంధు రూ.16 వేల వరకు పెంచుతామని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. ఇన్నాళ్లు పాలించిన పార్టీలు ఇవేమీ చేయకున్నా నేడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. లావాణి భూములకు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పట్టాదారు హక్కు పత్రం ఇస్తుందన్నారు. తెలంగాణకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందంటే అది కేసీఆర్, కేటీఆర్ వలనే సాధ్యమైందని మంత్రి సబితమ్మ అన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిస్తేనే ప్రజా పాలన వస్తుందని చెప్పారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లెలగూడలో ఇంటింటి ప్రచారానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, వాసవి మాత దేవాలయం చైర్మన్ తెరిటీపల్లి శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలువురు ముఖ్య నేతలు బీఆర్ఎస్ పార్టీని వీడి బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్ఆర్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కార్పొరేటర్ పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, అతని అనుచరులు, బీఆర్ఎస్ కంటెస్టెంట్ కార్పొరేటర్, జిల్లెలగూడ మాజీ ఉపసర్పంచ్ సిద్దాల బాలప్ప అండాలు, అనుచరులు, సప్పిడి జంగారెడ్డి, సప్పిడి శ్రీకాంత్ రెడ్డి, బచ్చనమోని రమేష్ యాదవ్, జిల్లెల దామోదర్ రెడ్డి, సాయి కృప నగర్ కాలనీ అధ్యక్షుడు ప్రేమ్ తదితరులకు మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న చిగురింత పారిజాత నర్సింహారెడ్డి..

మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓటమే లక్ష్యంగా.. కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా అధికార పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకునేందుకు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పావులు కదుపుతున్నారు. అధికార పార్టీలో ఉన్న అసమ్మతి నేతులను కలుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సముచిత ప్రాధాన్యం ఇస్తామని చెప్పి అసమ్మతి నేతలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఒక్కరోజులోనే జిల్లెలగూడలోని ఎక్కువ మంది ఓటర్లను ప్రభావితం చేసే నాయకులకు (దాదాపు 10మందికి) కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలో చేర్చుకున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో అధికార పార్టీకి చెందిన కొందరు కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

భారత కమ్యూనిస్ట్ పార్టీ బలపర్చిన ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ నామినేషన్ ర్యాలీకి ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బయలుదేరిన సీపీఐ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ - వనస్థలిపురం



న్యాయ సేవా సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ శశిధర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్య పురి

రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ 'ఆర్థిక, ఇతర వైకల్యాల కారణంగా ఏ పౌరుడికి న్యాయం కోసం అవకాశాలు నిరాకరించబడకుండా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39-ఏ సమాన న్యాయం, ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రాథమిక హక్కులలో భాగంగా న్యాయ సహాయం, సత్వర విచారణను పరిగణించాలని సుప్రీంకోర్టు పేర్కొందన్నారు. అనంతరం కొత్తగా ఎంపికైన ప్యారా లీగల్ వాలంటీర్ కు జడ్జీ ఐడెంటిటీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీ పట్టాభి రామ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్, అదనపు జిల్లా జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, మహాత్మా గాంధీ న్యాయ కళాశాల విద్యార్థులు, ప్యారా లీగల్ వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి, శ్రీరామ కాలనీకి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు జల్‌పల్లి మున్సిపాలిటీ పార్టీ ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సబితమ్మ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని, ప్రజల గుండె చప్పుడు తెలిసిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. మీ కోసం మీలో ఒకరిగా, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి.. మహేశ్వరం ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 0ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, సీనియర్ నాయకులు సూరెడ్డి గోపాల్ రెడ్డి, ఎండీ సాదిక్ పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : కమిషనర్ శ్రీకాంత్

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తుర్కయంజాల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఓటర్ అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాలరాజు, బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, మల్లేష్, అర్చన, నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ కలకొండ రాజు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

టీవీఆర్ స్కూల్స్‌లో 'పినాకిల్ ఎడ్యుకేషన్ వారి స్పోర్ట్ మీట్'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో "పినాకిల్ ఎడ్యుకేషన్ వారు స్పోర్ట్స్ మీట్ " చిల్డ్రన్స్ డే " లో భాగంగా " స్పోర్ట్స్ డే " ఏర్పాటు చేసి 1 గ్రేడ్ నుండి 5 గ్రేడ్ వరకు స్పోర్ట్స్ మీట్ 2023 ం24 టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీమతి సత్య శ్రీ (తెలంగాణ స్పోర్ట్స్ కన్వీనర్, చిల్డ్రన్స్ సైకాలజిస్ట్) , పినాకిల్ స్పోర్ట్స్ టీం పాల్గొన్నారు. చిన్నారుల చేత మార్చ్ ఫాస్ట్ స్పైడర్ మాన్ డోరేమాన్ లా హంగామా వెల్లివెత్తిన చిన్నారుల ఆనందం బుడిబుడి అడుగులతో పరుగులు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దీప్తి రెడ్డి రన్నింగ్ కాంపిటీషన్స్ ప్రారంభించారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో ఆటల పోటీలలో పాల్గొన్నారు.

కృష్ణారావు నామినేషన్‌కు తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ ఆధ్వర్యంలో హస్మత్ పెట్ ఆంజనేయస్వామి టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభమైంది. కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సుభిక్షంగా ఉందని డివిజన్ పరిధిలోని మన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. అందరం కారు గుర్తుపై ఓటు వేసి మాధవరం కృష్ణారావును అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయనందించాలని కార్పొరేటర్ ప్రజలను కోరారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



- **మైనంపల్లి వాణి హన్మంతరావు**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సతీమణి మైనంపల్లి వాణి హన్మంతరావు అన్నారు. గురు వారం ఆమె వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్, కాకతీయ నగర్, ఇ డబ్ల్యూ హిల్ కాలనీ, జెకె నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ ఐదేండ్ల కాలంలో మల్కాజిగిరిలో మైనంపల్లి చేసిన అభివృద్ధి,సేవా కార్యక్ర మాలను చూసి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల శీను, నాగరాజ, డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, కార్య కర్తలు, మైనంపల్లి అభిమానులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న బండి రమేష్.... ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కుత్బుల్లాపూర్ ప్రజలే నా బలం.. నా బలగం

- **బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్**



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలే తన బలమని.. బలగమని, ప్రజల అండదండలతోనే కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఉదయం 9. గంటలకు గాజులరామారం చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకుకొని, భారీ బైక్ ర్యాలీగా కుత్బుల్లాపూర్ ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకొని బీజేపీ జనసేన కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు గురువారం నాడు గాజులరామారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, బీజేపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు ,నాయకులు, జనసేన పార్టీ నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై, తనను ఆశీర్వదించాలని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.

అభివృద్ధిని చూసి భారీ మెజారిటీతో గెలిపిస్తారు



- **మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

ముఖ్యమంత్రి కేసీఆర్ తనను నమ్మి బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించినందుకు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, కూకట్ పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి అభ్యరి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా, మొదటగా కుటుంబ సమేతంగా కె.పి. హెచ్.బి. కాలనీలోని వినాయక ఆలయంలో, కూకట్‌పల్లి హనుమన్ ఆలయంలో పూజలు చేసి, కూకట్ పల్లి మసీదులో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తన మాతృమూర్తి ఆశీర్వాదం తీసుకొని ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌తో కలిసి కూకట్‌పల్లి నుండి ర్యాలీగా నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ,ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రి కేటీఆర్ సహకారంతో, వేల కోట్ల రూపాయలతో మంచినీటి సమస్యను, ట్రాఫిక్ సమస్యను నిర్మూలించామన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్యకర్తలకి, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.



కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న మాధవరం కృష్ణారావు ..
నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు శ్యామలరాజు, గురుస్వామి ఉన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

సీఎం కేసీఆర్ పాలనే ఈ రాష్ట్రానికి దిక్సూచి

- **కార్పొరేటర్ రావుల శేషగిరి**



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీఎం కేసీఆర్ పాలనే ఈ రాష్ట్రానికి దిక్సూచి అని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు కెపి. వివేకానంద్ నామినేషన్ దాఖలు సందర్భంగా గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు డివిజన్‌లో పురవీధులలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వివేకానంద్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

- **కార్పొరేటర్ కొలుకుల జగన్**



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కె.పి వివేకానంద్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి వివేకానంద్ నామినేషన్ దాఖలు సందర్భంగా జగద్గిరిగుట్ట బీఆర్ఎస్ శ్రేణులు పురవీధుల్లోలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలననే రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ విజయాన్ని ఆపలేరని వ్యాఖ్యానించా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్, పద్మనగర్ ఫేజ్ -1 కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొట్టి రమణ గురువారం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, శివ ప్రవీణ్, బాలాజీ, వెంకటేష్, శ్రీనివాస్, రాంబాబు, అర్జున్ రావ్, సంజీవ్ యాదవ్ తదితరులు చేరారు. జనసేన పార్టీ నాయకులు అడప వీరేశ్వర్ రావ్,, తాతాజీ, సాయి గారు, శివకుమార్, శ్రీశైలం గౌడ్‌కి మద్దతు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి, భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ నామినేషన్ ర్యాలీలో, జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

'వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి తుడి మేఘారెడ్డిపై చర్యలు తీసుకోవాలి'



- సబ్ కాంట్రాక్టు ఇప్పిస్తామని రూ.3 కోట్ల 55 లక్షల చీటింగ్
- మేఘారెడ్డి తమ డబ్బులు చెల్లించకపోతే ఆయన ఇంటి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటాం
- బాధితులు ఒగ్గు పర్వతాలు, నాగమ్మ ఆరోపణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సబ్ కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి రూ.3 కోట్ల 55 లక్షలు చీటింగ్ చేసిన వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మేఘారెడ్డిపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా, కోడేరు గ్రామానికి చెందిన భార్య భర్తలు (బాధితులు) ఒగ్గు పర్వతాలు, నాగమ్మలతో కలిసి నీల వెంకటేష్ మాట్లాడుతూ మేఘారెడ్డికి ఛత్తీస్ ఘడ్ లో రైల్వే కాంట్రాక్టు వచ్చిందని, ఇందులో సబ్ కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి తప్పుడు పత్రాలతో ఒప్పందం చేసుకున్నారని పర్వతాలు ఆరోపించారు. ఒప్పదం ప్రకారం 2017లో తాను ఛత్తీస్ ఘడ్‌లో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నెలలో 20 రోజుల పాటు అక్కడే ఉండి పనులు చేయించడం జరిగిందని, చేసిన పనికి బిల్లులు ఇవ్వమని అడిగితే సదరన్ కంపెనీ వారు ఇవ్వలేదని చెప్పడంతో తాను అప్పులు తెచ్చి పనులు చేయించానని కన్నీటి పర్యంతమయ్యారు. మేఘారెడ్డిపై తనకు అనుమానం వచ్చి సదరన్ కంపెనీలో బిల్లుల గురించి ఆరా తీయగా బిల్లులు ఎప్పుడో చెల్లించమని అధికారులు తెలిపారని వివరించారు. తమకు డబ్బులు చెల్లించాలని కోరగా పది లక్షల రూపాయలు ట్రాన్స్‌ఫార్ చేశామని, మిగిలిన రూ.3 కోట్ల 55 లక్షలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో స్థానిక వనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పలు సెక్షన్ల కింద మేఘారెడ్డిపై కేసులు నమోదు చేయడం జరిగిందని బాధితులు వెల్లడించారు. పోలీసులు తమకు న్యాయం చేయకపోవడంతో కొంత మంది పెద్దల ద్వారా రెడ్డిని సంప్రందించగా కోర్టుకు వెళ్ళమని చెప్పారని ఆయన ఆరోపించారు. తమకు తరచు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తుడి మేఘారెడ్డి డబ్బులు చెల్లించకపోతే ఆయన నివాసం ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రకులాల పెద్దపీట వేస్తే గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చారని అనుకున్నామని, కానీ దొంగ కాంట్రాక్టర్లకు భూ కబ్జాదారులకు టికెట్లు ఇచ్చినట్లుగా అర్థమైందన్నారు. వెంటనే టీపీసీసీ అధిష్టానం మేఘారెడ్డిపై చర్యలు తీసుకుని, టికెట్ రద్దు చేయాలని, లేకపోతే బీసీలందరినీ ఏకం చేసి వనపర్తి నియోజకవర్గంలో ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తామని నీల వెంకటేష్ హెచ్చరించారు. ఈ విషయంపై ఎలక్షన్ కమిషన్, రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాజ్ కుమార్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

ముజీబ్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం

పలు అంశాలపై చర్చించి తీర్మానం



నవతెలంగాణ- సిటీ బ్యూరో

టీఎన్జీఎస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సేవారత్న డా.యస్.యమ్.హుస్సేని (ముజీబ్) అధ్యక్షతన గురువారం గృహకల్ప కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. టీఎన్జీవోస్ మాజీ సభ్యులు మలిదశ ఉద్యమకారులు ఆర్.రంజనా, బి.రేచల్ కి సీమ ముజీబ్ , మహిళా ఉద్యోగుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. ఇందులో పెండింగ్‌లో ఉన్న డీఏ వెంటనే విడుదల చేయలని, ఆర్థిక శాఖలో పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. డిసెంబర్ రెండో వారంలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌పై సుదీర్ఘంగా చర్చించడంతో పాటు 2024 డైరీ వేడుకలు నిర్వహించాలని తీర్మానం చేశారు. ఉద్యోగుల సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. డా.కల్పనా కాంటే బదిలీపై తదుపరి చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుడు మహమ్మద్ ఇబ్రహీం సమస్య పరిష్కరించాలని తీర్మానించారు. వివిధ యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, ఈగ నరేష్ కుమార్, సభ్యులు వైదిక్ శస్త్ర, సుజాత, గీత, ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, గెజిటెడ్ అధికారి బి వెంకటరెడ్డి, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యురాలు జానకి, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్ పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

విప్లవోద్యమ బలోపేతానికి అలు పెరగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి చంద్ర పుల్లారెడ్డి అని ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి అన్నారు. గురువారం సుందర య్య కళా నిలయంలో గోదావరిలోయ రైతాంగ ప్రతిఘటన పోరాట వ్యవస్థాప కుడు చంద్ర పుల్లారెడ్డి 33వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వక్తలతో కలిసి పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చంద్రపుల్లారెడ్డి 1917లో కర్నూలు జిల్లా వెలుగోడులోని రైతు కుటుంబం లో జన్మించి మద్రాస్‌లో ఇంజినీరింగ్ చదివి జాతీయో ద్యమంలోకి చేరాడన్నారు. ఆతర్వాత కమ్యునిస్టు పార్టీలో చేరి మార్క్సిజం, లెనినిజంపై అధ్యయనం చేశారన్నారు. విప్లవోద్యమ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీని 18 రాష్ట్రాలకు విస్తరించడంలో కీలకభూమికను పోషించారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాంచంద్రన్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్ మాట్లాడుతూ.. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు చేసి తాడిత పీడిత ప్రజల పక్షాన నిలిచిన గొప్ప పోరాట యోధుడు చంద్రపుల్లారెడ్డి అన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించినప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. సభలో ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల అప్పల రాజు, రాంచంద్రన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్, నేతలు భాను ప్రసాద్, దుర్గం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఎఫ్ఏ ఛాంపియన్ షిప్ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్‌లోని క్రీడాకారుల స్ఫూర్తిదాయకమైన క్రీడా ప్రయాణాలను ప్రదర్శించిన ఎస్ఎఫ్ఏ ఛాంపియన్ షిప్ యువ క్రీడాకారులు పోటీపడటానికి, క్రీడలలో రాణించడానికి ఒక స్థిరమైన పర్యావరణ వ్యవస్థను ఎస్ఎఫ్ఏ ఛాంపియన్ షిప్ నిర్మిస్తోందని గురువారం ఒక ప్రకటన పేర్కొంది. యు-10, యు-14, యు-17 విభాగాలలో విలు విద్య పోటీలు అద్భుతమైన ప్రదర్శనతో ముగిశాయి. గచ్చిబౌలి స్టేడియంలో ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లో 14వ రోజు విలు విద్య, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, చెస్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, త్రోబాల్‌తో సహా తొమ్మిది క్రీడలలో 1,500 మంది యువ క్రీడాకారులు పోటీపడ్డారు. చాంపియన్‌షిప్ ముగింపు దశకు చేరుకుంటున్నందున హైదరాబాద్ త్వరలో నగరంలో "క్రీడల్లో నంబర్ వన్ స్కూల్"ని కనుగొననుంది. ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లో యు-17 బాలుర విభాగంలో శ్రీసాయి మోడల్ స్కూల్ నుండి అథ్లెట్లు తమ జీవితంలో మొదటిసారిగా కబడ్డీలో పోటీ పడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్, శ్రీ రజనీకాంత్, ఈ విద్యార్థులను కబడ్డీకి పరిచయం చేయడంలో సమగ్ర పాత్ర పోషించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి ఖాయం

- ఫామ్ హౌస్ కే పరిమితం కానున్న కేసీఆర్
- కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట:

బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఫామ్ హౌస్ కే పరిమితం అవుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. గురువారం నల్లకుంట డివిజన్ పరిధిలోని పాత రామాలయంలో బీజేపీ అభ్యర్థి చెన్నబోయిన కృష్ణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉందని, నిరుద్యోగ యువత నుండి విద్యార్థులు, మహిళల్లో ఉద్యోగులు, కార్మికులు బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఓటమి ఖాయమని కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమవుతారన్నారు. ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని భారత స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల్లో ఇప్పటివరకు బీసీ ముఖ్యమంత్రిని చూడలేదని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో బీసీ ముఖ్యమంత్రిని చూడబోతున్నామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న కుటుంబ పాలన అవినీతి పాలన నియంతృత్వ రజాకర్ల, నిజాం పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారు. కుటుంబ పాలనలో వేలకోట్ల దోపిడీ చేసి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు . బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో కూడా రెండు కుటుంబ పార్టీలే ఈ రెండు పార్టీలు కూడా అవినీతి పార్టీలే ఈ రెండు పార్టీలు కూడా బొమ్మ బొరుసులాంటివే అని గతంలో ఈ రెండు పార్టీలు పొత్తులు పెట్టుకొని పనిచేసాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే తప్ప కాంగ్రెస్ ఏనాటికి కాదని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అది బీఆర్ఎస్‌కి వేసినట్లే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసినట్లయితే అది మజ్లీస్ పార్టీకి ఓటు వేసినట్లే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని తెలంగాణ ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రధాన నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై అమృత, సీనియర్ నాయకులు శ్యామ్ రాజ్, నాగభూషణం చారి, మధు యాదవ్, నందకిషోర్ యాదవ్, తిరుపతి గుప్తా తదితర నాయకులు పాల్గొన్నారు.

నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా ఫిరోజ్ ఖాన్ నామినేషన్



నవతెలంగాణ-మెహిదీపట్నం

నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఫిరోజ్ ఖాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయ లుదేరి నాంపల్లి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్న ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి లావణ్యకు సమర్పించారు. ప్రజలందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజ కవర్గం ప్రజలు ఎంఐఎం పార్టీ అవి నీతితో విసిగిపోయారని ఈసారి తన గెలుపు ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలోని బహుజన సమాజ్వాది పార్టీ అభ్యర్థిగా ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో పోచగారి నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు. నవతెలంగాణ - ముషీరాబాద్



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకుడు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో గురువారం బీజేపీ సీనియర్ నాయకుడు తులసీరెడ్డీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సామ రంగారెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

స్థానిక కార్పొరేటర్ల సహకారంతో ఈ ఎన్నికల ప్రచారంలో ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి దూసుకుపోతున్నారు. ఈ మేరకు గురువారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ చౌరస్తాలో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డిలు నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవ కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ వర్ధన్ రావు, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య గౌడ్, అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, భ్రమరాంబ, సంతోషి, సంధ్య, సుధా, దేవిక, ప్రసన్న, నాయకులు జైపాల్ రెడ్డి, శ్రీధర్ రావు, రవిశంకర్, శ్రీనివాస్ శర్మ, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,చందు, సుమంత్ రెడ్డి ,నరసింహారెడ్డి, రమేష్, వెంకట్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఫణి, సుధీర్, కామేష్ ,కిషోర్, విజయ్, భరత్, సురేష్, ప్రేమ్, భాను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

68 మంది అభ్యర్థులు.. 83 నామినేషన్లు దాఖలు

- జిల్లా వ్యాప్తంగా 156 నామినేషన్‌లు దాఖలు
  మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
- ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాన-సిటిబ్యూరో

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మేడ్చల్‌లో 24 నామినేషన్లు దాఖలైనట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కూకట్ పల్లి నుంచి బీఆర్ ఎస్ అభ్యర్థి మాధవరం శివయ్యగారి కృష్ణరావు 4సెట్లు నామినేషన్స్ వేసినట్లు తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 27 నామినేషనలు, 24 మంది అభ్యర్థులు, మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి 13 నామినేషనలు, 10 మంది అభ్యర్థులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



నుంచి 13, నామినేషన్‌లు, 10 మంది అభ్యర్థులు, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 14, నామినేషన్‌లు, 10 మంది అభ్యర్థులు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 16 నామినేషన్‌లు, 14 మంది అభ్యర్థులు ఉన్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, ప్రారంభం నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 156 నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

అదరకు బెదరకు అండగా నేనుంటా

- ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయ రెడ్డి...

నవ తెలంగాణ - బంజారా హిల్స్...

అందరి అభివృద్ధి కోసం చేస్తున్న ఈ యజ్ఞంలో మీ కుటుంబ సభ్యురాలిగా మిమ్మల్ని వెడుకుంటున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయ రెడ్డి అన్నారు. గురువారం ఆమె నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు బయలుదేరే ముందు ఆల యాల్లో ప్రత్యేక పూజలు,మజిదు చర్చల్లో ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఎంపి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్,మాజీ కార్పొరేటర్ షరీఫ్, మధుకర్ యాదవ్,మోహన్ యాదవ్, భారీ జన సందోహంతో కలిసి బడా గణేష్ చౌరస్తా నుంచి రైల్వే గేట్ మీదుగా వెళ్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

కోమటిరెడ్డి వెంకట్,విజయ రెడ్డిలు మాట్లాడుతూ... ఖైరతాబాద్ గడ్డ పిజేఆర్ అడ్డా అనరి.. అవినీతి పాలనకు అంతం పలికే సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో కార్పొరేటర్‌గా





ఖైరతాబాద్ డివిజన్ లో సేవలందిస్తున్న తనకు నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించి హస్తాన్ని హస్తగతం చేసుకోవడానికి ఓటు అనే ఆయుధంతో అసెంబ్లీకి పంపాలని ప్రశ్నించే గొంతుకగా సమస్యల పరిష్కార మార్గాలు చూపే మార్గదర్శిగా ఉంటానన్నారు. మీ కుటుంబ సభ్యురాలిగా మీలో ఒకర్తై అనునిత్యం మీతో కలిసి ఉండే అభ్యర్థి కావాలా గెలిచాక కలవకుండా కేవలం ఎన్నికల సమయం లో కలిసే అభ్యర్థి కావాలా మీరే ఆలోచించుకోవాలని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని మహిళా లోకం భారీ సంఖ్యలో పాల్గొని జై కాంగ్రెస్ నినాదాలతో పీజేఆర్ జిందాబాద్ పీజేఆర్ అడ్డా ఖైరతాబాద్ గడ్డ అంటూ ర్యాలీలో భాగస్వాములు అయ్యారు.

ఖైరతాబాద్‌లో 9 నామినేషన్లు

గురువారం 9 నామినేషన్లు వేయగా అందులో బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి నాలుగు సెట్లు, బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ 1 సెట్, కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరు పి విజయ రెడ్డి, బి రాజు యాదవ్, ఎం ఎంఎస్‌పి,పార్టీ ఎండీ అబ్దుల్ ఖదీర్, ఇండి పెండెంట్ అభ్యర్థులుగా ఇద్దరు,జై భారత్ పార్టీ నుంచి ఇద్దరు నామినేషన్లు వేశారు.

బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి నామినేషన్

నవతెలంగాణ - సంతోష్ నగర్



మలక్‌పేట నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి ఎన్నికల నామినేషన్ భారీ ర్యాలీని గురు వారం ఎమ్మెల్యే రాజా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా సింగ్ మాట్లాడుతూ మలక్ పేటలో గుండా రాజ్యం తరిమికొట్టాలంటే బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మలక్ పేటలో కాషాయజెండా ఎగుర వేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎంఐఎం నుంచి గెలిచిన ఎమ్మెల్యే బలాల నియోజకవర్గానికి ఒరగ బెట్టిందేమి లేదని విమర్శించారు. మలక్‌పేటలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ, నాయకులు సందడి సురేందర్ రెడ్డి, లింగాల హరి గౌడ్, వినోద్ గౌడ్ పాల్గొన్నారు.

'సామ రంగారెడ్డిని మెజార్టీతో గెలిపించాలి'



నవతెలంగాణ - నాగోల్

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ గురువారం కృషి నగర్ కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ ఇంటికి వెళ్లి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దల ఐలయ్య, డప్పు రాజు, సంజీవ రెడ్డి, కేసిరెడ్డి పద్మ రెడ్డి, సరస్వతి, మైనం రాజేశ్వర్, ప్రభాకర్ గౌడ్, చంద్రశేఖర్ రావు, నరేందర్ రెడ్డి, కుమార్ గౌడ్, కృష్ణ గౌడ్, జూలూరి రమేష్, చంద్ర శేఖర్ అంబానీ, అనిత, కవిత, సంతోష్, అశోక్, స్వామి, శివ కుమార్, మనోజ్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



నవతెలంగాణ - వనస్థలిపురం

చింతల కుంటలోని వాసవి శ్రీ నిలయంలోని చిన్నారులు..పర్యావరణ పరిరక్షణ మనందరీ బాధ్యత అని వారం రోజుల నుండి వివిధ రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. గురువారం చిన్నారుల తల్లిదండ్రులు, స్నేహితులతో సంప్రదాయబద్ధమైన దివ్వెలు వెలిగించి, ఆ వెలుగులో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని.. దీపావళికి అధిక శబ్దాలు, కాలుష్యం వెదజల్లే క్రాకర్స్ వాడబోమని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో పాల్గొన్న పెద్దలు పిల్లల అవగాహన, చైతన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ పిల్లలు అపూర్వ, వైష్ణవి, శ్రేయ, ఆఫ్సిన్, తీర్థా రెడ్డి, ధ్రువ, సమ్మన్, సంప్రీతి పాల్గొన్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,760	▼	440
22 క్యారెట్లు	55,700	▼	400
కిలో వెండి	76,200	▼	300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

బిజినెస్

అపోలో హాస్పిటల్స్ లాభాల్లో 14% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో అపోలో హాస్పిటల్స్ ఏడాదికేడాదితో పోల్చితే 14 శాతం వృద్ధితో రూ.233 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.204 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.4,251 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ2లో 14 శాతం పెరిగి రూ.4,846.9 కోట్లుగా చోటు చేసుకుందని ఆ సంస్థ గురువారం వెల్లడించింది. వచ్చే నాలుగో త్రైమాసికంలో తమ డిజిటల్ హెల్త్ వేదిక అపోలో హెల్త్‌కో లాభాల్లోకి రానుందని అపోలో హాస్పిటల్స్ అంచనా వేసింది. సెప్టెంబర్ 27న కోల్‌కత్తా, సోనాపూర్‌లోని రెండు మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లను కొనుగోలు చేసింది. వీటి సామర్థ్యం 325 పడకలుగా ఉన్నాయి. పూణెలోని కొత్త హాస్పిటల్‌లో రూ.675 కోట్లతో 250 పడకలను పెంచనున్నట్లు పేర్కొంది. దీంతో మహారాష్ట్రలోని ముంబయి, పూణె, నాసిక్‌లోని తమ హాస్పిటల్స్‌లో 1000 పడకలకు విస్తరించనున్నట్లు వెల్లడించింది. గురువారం బిఎస్‌ఇలో అపోలో హాస్పిటల్స్ షేర్ 3.78 శాతం పెరిగి రూ.5,304 వద్ద ముగిసింది.

ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్‌కు రూ.77 కోట్ల రెవెన్యూ

కూలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.77.02 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.67.31 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో రూ.4.63 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం త్రైమాసికంలో రూ.4.47 కోట్లుగా నమోదయ్యింది. 2023-24 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 18.23 శాతం వృద్ధితో రూ.132.22 కోట్ల రెవెన్యూ ఆర్జించినట్లు ఐస్‌మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ సిఎం చంద్రకాంత్ పటేల్ తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా లాభాల్లో తగ్గుదల

ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 30 శాతం తగ్గుదలతో రూ.10.21 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.14.51 కోట్ల చొప్పున లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో రూ.4.79 కోట్ల లాభాలు ప్రకటించింది. క్రితం క్యూ2లో కంపెనీ రెవెన్యూ 3 శాతం పెరిగి రూ.118.95 కోట్లుగా నమోదయ్యింది. తమ కంపెనీ ఐటి భద్రతను మెరుగుపర్చుతున్నామని గ్రాన్యూల్స్ ఇండియా సిఎండి డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి అన్నారు.

భారత్‌లో వ్యాపారాన్ని కొనసాగిస్తాం

- డిస్నీ సిఇఒ వెల్లడి

న్యూయార్క్ : భారత్‌లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్ స్పష్టం చేశారు. అమెరికాకు చెందిన ఈ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ భారత్‌లోని తన వ్యాపారాలను విక్రయించనుందని గత కొన్ని రోజులుగా వస్తున్న ఊహాగానాలను ఐగర్ ఖండించారు. తమ వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. భారత్‌లో తమ వ్యాపారం సజావుగా సాగుతోందని.. లాభాలను ఆర్జిస్తున్నామన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో మార్కెట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు.

టీవీఏలో కొత్త కుటుంబాన్ని కనుగొన్నాను.. లోకి సీజన్ 2 టామ్ హిడిల్‌స్టన్

నవతెలంగాణ-హైదరాబాద్ : గాడ్ ఆఫ్ మిస్చీఫ్‌తో మరపురాని ప్రయాణంలో వీక్షకులను తీసుకువెళ్లేందుకు, మార్వెల్ స్టూడియోస్ లోకి సరికొత్త సీజన్‌ను డిస్నీ హాట్‌స్టార్ అందిస్తోంది. మొదటి సీజన్ భారీ విజయం సాధించిన తర్వాత తర్వాత, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కెవిన్ ఆర్. రైట్ మరోసారి అభిమానుల-ఇష్ట పాత్ర లోకిని మళ్లీ తెర పైకి తీసుకురాగా, ఈ పాత్రను ప్రియమైన స్టార్ టామ్ హిడిల్‌స్టన్ పోషించారు. అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్‌కు జస్టిన్ బెన్సన్, ఆరోన్ మూర్‌హెడ్, డాన్ డెలీవ్ మరియు కస్రా ఫరాహానీ దర్శకత్వం వహించారు. లోకి రెండవ సీజన్, ఇప్పుడు డిస్నీం హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతోంది. సీజన్ 1లో దిగ్భ్రాంతికరమైన ముగింపు అనంతరం లోకి టైమ్ వేరియెన్స్ అథారిటీ (TVA) ఆత్మ కోసం పోరాటంలో చిక్కుకుంటుంది. నటీనటులు సోఫియా డి మార్టినో మరియు ఓవెన్ విల్సన్ కల్ట్ షోలో తమ పాత్రలను తిరిగి కనిపించడంతో పాటు కొత్త సాహసాన్ని చేస్తూ లోకిలో చేరారు. మార్వెల్ స్టూడియోస్ లోకి సీజన్ 2ని హిందీ, ఇంగ్లీష్, తమిళం మరియు తెలుగులో ప్రతి వారం కొత్త ఎపిసోడ్‌లతో ప్రసారం అవుతోంది.

నయారా ఎనర్జీ పండుగ రివార్డింగ్ ఆఫర్లు

ముంబయి : ప్రస్తుత పండుగ సీజన్ సందర్భంగా నయారా ఎనర్జీ తమ వినియోగదారులకు ప్రత్యేక రివార్డులను అందిస్తున్నట్లు తెలిపింది. ఇందుకోసం 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్'ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ క్యాంపెయిన్‌లో వినియోగదారులు రూ.200 కంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.1,000 వరకు ఖచ్చితమైన వోచర్లను అందిస్తున్నట్లు పేర్కొంది. వోచర్లతో పాటు కస్టమర్‌లు స్మార్ట్‌ఫోన్‌లు, 2 వీలర్‌ల నుండి కార్ల వరకు అనేక బహుమతులను గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.

పర్ఫెక్ట్ దీపావళి లుక్స్: స్టైలింగ్ మేక్‌ఓవర్.. డైసన్ ఎయిర్‌వ్రాప్ మల్టీ-స్టైలర్

నవతెలంగాణ-హైదరాబాద్ : దీపావళి సీజన్లో, అనేక దీపావళి పార్టీలు, కార్డ్ రాత్రులు మరియు వేడుకలు చేసుకోవలసిన కారణంగా హెయిర్ స్టైలింగ్ రోజువారీ వ్యవహారం అవుతుంది. అయినప్పటికీ, తరచూ స్టైలింగ్ చేసుకోవడంతో మన జుట్టు దెబ్బ తింటుంది. అలాగే, ప్రతిసారీ సెలూన్‌కి వెళ్లడం చాలా సమయం తీసుకోవడంతో పాటు, ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. ఈ సమస్యలకు పరిష్కారాన్ని అందించేందుకు డైసన్ ఎయిర్‌వ్రాప్ మల్టీ-స్టైలర్ అందుబాటులోకి వచ్చింది. ఇది విపరీతమైన వేడితో జుట్టుకు నష్టం కలుగకుండా, శిరోజాలను బుజ్జగించేందుకు అత్యుత్తమ దీపావళి బహుమతిని అందిస్తోంది. పండుగ సీజన్‌లో విపరీతమైన వేడితో డ్యామేజ్ కలుగకుండా మీ హెయిర్ గేమ్‌లో అగ్రస్థానంలో ఉండేలా డైసన్‌లో గ్లోబల్ లీడ్ స్టైలిస్ట్, అమీ జాన్సన్ కొన్ని హెయిర్ కేర్ మరియు స్టైలింగ్ చిట్కాలను మీ కోసం పంచుకున్నారు.

అయ్యో దానం..పాపం మల్లారెడ్డి

అప్పుల్లో దానం నాగేందర్

- కారు కూడా లేని మంత్రి మల్లారెడ్డి
- ఎన్నికల అఫిడవిట్లో సిత్రాలే సిత్రాలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

అబద్ధాలు ఆడినా అతికినట్టుండాలే అని ఎనకటికి ఒక సామెత ఉంది. తిమ్మిని బమ్మిని చేయడంలో నాలుగాకులు ఎక్కువ చదివిన మన నేతలు అబద్ధాలను నిజాలుగా నమ్మించడంలో ఘనాపాటీలు.. ప్రస్తుత ఎన్నికల్లో పోటీబడుతున్న అభ్యర్థుల అఫిడవిట్లు ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రోల్స్ రాయల్, మెర్సిడార్ బెంజ్, ఆడి లాంటి ఖరీదైన కారుల్లో తిరిగే నేతలు సైతం తమకేమీ లేదని ఎన్నికల్లో అఫిడవిట్లు దాఖలు చేస్తూ జనం చెవిలో పువ్వులు పెడుతున్నారు.

700 ఎకరాలున్నా కారు లేదంట..



ఒకనొక టైమ్‌లో పాలమ్మిన మంత్రి మల్లారెడ్డి నేడు కోట్లకు పడగలెత్తారు. ల్యాండ్ సెటిల్‌మెంట్ల నుంచి విద్యాసంస్థల వరకు ఈయన చేయని వ్యాపారం అంటూ లేదు. ఈ మధ్యన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ దిప్రెస్ కార్యక్రమంలో ల్యాండ్ కబ్జాలకు సంబంధించి ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ.. "తనకే 700 ఎకరాల భూమి ఉంది.. భూకబ్జాలు చేయాల్సిన అవసరం లేదు" అని కుండబద్దలు కొట్టారు.

హైదరాబాద్ చుట్టు పక్కల ఎకరా భూమి కనీసం రూ. కోటి నుంచి రూ.10 కోట్ల వరకు ధరలు పలుకుతున్నాయి. మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం చూసినా ఆస్తి విలువ ఎంతుంటుందో ఊహించుకోవచ్చు. తాజాగా ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో మాత్రం తనకు సొంతగా కారు కూడా లేదని చెప్పారు. రూ.90 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు.

అందులో రూ.38 కోట్లు భార్య కల్పన పేరున ఉన్నాయని తెలిపారు. అయితే, తన పేరున రూపాయి కూడా నగదు లేదని పేర్కొన్నారు. వందల కోట్ల భూములు తనకు ఉన్నాయని స్వయంగా ఒప్పుకున్న మంత్రిగారు అఫిడవిట్లో మాత్రం కనీసం కారు కూడా పేర్కొనడం కొసమెరుపు.

అప్పుల్లో దానం నాగేందర్



1994 నుంచి 2018 సాధారణ ఎన్నికల వరకు ఆసీఫ్‌నగర్, ఖైరతాబాద్ నియోజకవర్గాల నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర దానం నాగేందర్‌ది. వైఎస్ రాజశేఖరరెడ్డి, అనంతరం రోశయ్య మంత్రివర్గాల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేశారు. నిత్యం ఖరీదైన కార్లు, విమానాల్లో ప్రయాణం చేసే కార్పొరేట్ మంత్రికి స్థిర చరాస్థుల కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. తన పేరున రూ.22 కోట్ల ఆస్తులుండగా, బ్యాంకులు, వివిధ సంస్థల్లో రూ.47 కోట్ల అప్పులున్నాయని తెలిపారు. భార్య అనిత పేరున ఉన్న స్థిర, చరాస్థులు సైతం తనుకు ఉన్న అప్పుల కంటే తక్కువగా ఉన్నాయని చెప్పడం గమనార్హం.

పోరాటానికి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

కర్రలాగా సీపీఐ(ఎం) పనిచేస్తుంద న్నారు. రాజకీయాలతో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ఆలోచన చేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీని ఓడించమనే సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా.. కాంగ్రెస్‌కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నారు. వామపక్షాలకు కాకుండా బూర్జువా పార్టీలకు ఓట్లేస్తామనడం సరికాదన్నారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం..

దేశంలో బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్ని ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకొని, అన్ని పార్టీలను ఐక్యం చేస్తున్నామని తెలిపారు. కేరళలో కాంగ్రెస్, బెంగాల్‌లో తృణమూల్‌తో తగాదాలున్నా బీజేపీని ఓడించేందుకు సహకరిస్తున్నామన్నారు. తెలంగాణ లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందని, అలాంటి స్థితిలో మునుగోడులో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ గొప్ప పార్టీ అనో.. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తుందనో.. ప్రజలకు మేలు చేస్తుందనో.. కాదన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమేనని స్పష్టంచేశారు. పోడు భూములు, ఇండ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) కాదా.. కేసులు పెడుతుంది బీఆర్ఎస్ కాదా.. అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదు..

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో.. అనుకున్నామని, కానీ ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సీపీఐ(ఎం)తో ఎలా కలుస్తామని బీఆర్ఎస్ ప్రశ్నించిందని తెలిపారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కొని ఉందని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఊపు ఉంటే దాని చంకన, లేదంటే బీజేపీ చంకన కేసీఆర్ ఎక్కుతాడని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ బీఆర్ఎస్ లేదా.. అని ప్రశ్నించారు.

సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం: తమ్మినేని



ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గడ్డిపోచతోనైనా జట్టు కడతామన్నారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీ గెలిచి ఉంటే రాష్ట్ర రాజకీయాలే మారేవని, కానీ వామపక్షాల అండతో దాన్ని అడ్డుకోవడం వల్లనే బీజేపీని అక్కడ ఓడించగలిగామని తెలిపారు. అనంతరం భారీ ప్రదర్శనగా వెళ్లి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో తమ్మినేని నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఖమ్మం అభ్యర్థిగా యర్రా శ్రీకాంత్ నామినేషన్ వేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఊడిగం చేయాలా?



కాంగ్రెస్ అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. 'ఖమ్మంలో ఒక్క స్థానం లేకుండా పొత్తులో ఎక్కడికి పోవాలి, వారికి ఊడిగం చేయడానికి పోవాలా..' అని ప్రశ్నించారు.

కేరళలో సీపీఐ(ఎం)ను ఓడించాలని.. తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా.. ఆ పార్టీ కన్నా బీజేపీ ప్రమాదకారి కాబట్టి కాంగ్రెస్‌తోపాటు ఇండియా కూటమిలో ఉన్నామని తెలిపారు. అంబాని, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్టు బీజేపీ వ్యవహరి స్తోందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్లు గతంలో ఎక్కడున్నారని, రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా అని ప్రశ్నించారు. వీళ్లు రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు.. హ్యాండ్ ఇచ్చే పార్టీ అని తెలిపారు. పదవులు, అధికారం తప్ప బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు, కార్మికులు, వ్యవసాయదారులు, కార్పొరేట్లు, ఉత్పత్తిదారులు దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని అన్నారు.

బి.వెంకట్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

కాంగ్రెస్ తుది జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించిన నీలం మధను పక్కన బెట్టి ఆయన స్థానంలో కట్టా శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ కేటాయించారు. చార్మినార్‌కు మహ్మద్ ముజీబుల్లా షరీఫ్, మిర్యాలగూడకు బత్తుల లక్ష్మారెడ్డి, సూర్యాపేటకు రామిరెడ్డి దామోదం రెడ్డి, తుంగతుర్తికి ఎస్సీ మందుల సునిల్‌ను అభ్యర్థులుగా ప్రకటించారు. నామినేషన్లకు శుక్రవారం చివరి కావటంతో ఆయా నియోజక వర్గాలలో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరిచిన అభ్యర్థులు తుది జాబితాకై ఉత్కంఠగా ఎదురు చూశారు. కాంగ్రెస్ అధిష్టానం తుది జాబితా ప్రకటించటంతో ఆ ఉత్కంఠతకు తెరపడినట్టయింది.

రాజకీయ నాయకులు అపరిష్కృతమైన అవసరాన్ని తప్పక పరిష్కరించాలి

- స్నువు చేంజ్ నాయకులు

నవతెలంగాణ-హైదరాబాద్ : నవంబర్ 30న తెలంగాణ, అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో, స్నువు చేంజ్ నాయకులు అంజు అరోరా, దివ్య రాజేశ్వరి పూపద్రస్తా ప్రారంభించిన ఆన్‌లైన్ పిటిషన్ల పై చర్చ మొదలైంది. అనేక మంది సామాజిక కార్యకర్తల మాదిరిగానే, వారు కూడా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు తగిన పారిశుద్ధ్య సౌకర్యాల ఆవశ్యకత వంటి కొన్ని కీలక సమస్యలు పరిష్కరించబడలేదని నమ్ముతున్నారు. "గత సంవత్సరం, రాజ్యసభలో సమర్పించిన ఒక నివేదిక భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో చూస్తే, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో అతి తక్కువ మరుగుదొడ్లు ఉన్నాయని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30,023 పాఠశాలల్లో, 2,124 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. పారిశుద్ధ్య సౌకర్యాలు లేని పాఠశాలలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం తెలంగాణ," అని అంజు అరోరా చెప్పారు.

దీపావళి సీజన్ కోసం డిజిటల్ గోల్డ్ పై PhonePe క్యాష్‌బ్యాక్ ఆఫర్లు

నవతెలంగాణ-హైదరాబాద్ : దంతేరస్ (ధన త్రయోదశి), దీపావళి 2023 పండుగ సీజన్‌ను పురస్కరించుకుని, 24K బంగారంపై ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందించనున్నట్టు PhonePe నేడు ప్రకటించింది. PhonePe నుండి కనీసం రూ. 1000 విలువ కలిగిన డిజిటల్ బంగారం కొనుగోలు చేసే వినియోగదారులు, రూ.3000 వరకు గ్యారంటీ క్యాష్‌బ్యాక్‌లి అందుకోవచ్చు. ఈ ఆఫర్ నవంబర్ 9-12, 2023 మధ్య జరిపే వన్-టైమ్ లావాదేవీలన్నిటికీ (ఒక వినియోగదారుకు ఒకసారి) చెల్లుతుంది.

ఇచ్చంపల్లి నుంచి గోదావరి జలాల తరలింపు యోచన



నదుల అనుసంధానంపై రేపు కీలకభేటి

- డీపీఆర్ ఆమోదం పొందితే రాష్ట్రం హక్కులకు విఘాతం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానాన్ని మళ్లీ తెరమీదికి తెచ్చింది. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా నదుల ద్వారా కావేరికి మళ్లించడానికి ఉపక్రమించింది. రాష్ట్రానికి 1975లో బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన గోదావరి జలాలు ఇంతవరకు వినియోగించలేదు. 980 టీఎంసీల గోదావరి జలాలపై తెలంగాణకు ఉన్న హక్కులో 680 టీఎంసీలు మాత్రమే వాడుకుంటున్నది. గోదావరిపై నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రస్తుతం ఉపయోగంలోకి వచ్చే అవకాశంలేదు. నదుల అనుసంధానంతో తెలంగాణకు నష్టంకలిగే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఎలాంటి సమస్యాలేని గోదావరి జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్‌తో కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చోపచర్చలు చేస్తున్నది. ఇలా ఇప్పటికే 17 సమావేశాలు నిర్వహించింది. దీనికి నదుల అనుసంధానం అనే పేరు పెట్టింది. ఏపీకి చెందిన వెదిరె శ్రీరామ్‌ను చైర్మెన్‌గా పెట్టి కార్యక్రమాన్ని నడిపిస్తున్నది.

పునర్విభజన చట్టంలో భాగంగా చేసిన జల కేటాయింపులతోనే ఇప్పటివరకు నడుస్తున్నది. గత రెండేండ్లుగా గోదావరి-కృష్ణా- పెన్నా-కావేరీ నదుల లింక్ పేర గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తీసుకుపోయేందుకు ఇప్పటికే ఓ ప్రతిపాదన రూపొందించిన సంగతి తెలిసిందే. దీనిపై ఆయా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ప్రయత్నం చేస్తున్నది. ఇందుకు నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీని వేసింది. 18వ అత్యున్నత సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనుంది. దీనికి కేంద్ర జలసంఘం చైర్మెన్, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సాగునీటి శాఖ కార్యదర్శులతోపాటు ఇతర సభ్యులు హాజరవుతున్నారు. ఎజెండాలో గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్టు, కెన్-బెట్వా లింక్ ప్రాజెక్టు, పర్బతి-కలిసింద్-చంబల్ ప్రాజెక్టు, కోసి-మెచీ లింక్ ప్రాజెక్టు, ఇతర అంశాలు ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇందులో కోసి-మెచి లింక్ ప్రాజెక్టు ద్వారా మన దేశానికి సాగునీటిని తీసుకుపోయేందుకు నేపాల్ ప్రభుత్వం అంగీకరించడం లేదు.

బంపర్ హాలిడే షాపింగ్ సీజన్ కోసం సిద్ధంగా ఉన్న అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ఎగుమతిదారులు

నవతెలంగాణ-వరంగల్ : అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్‌లో భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే (బిఎఫ్‌సిఎమ్) సేల్ ఈవెంట్‌ల సందర్భంగా మిలియన్ల సంఖ్య లో 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ఈరోజు ప్రకటించింది. ఈ సంవత్సరం, వినియోగదారులకు గత సంవత్సరం ఈవెంట్ కంటే షాపింగ్ చేయడానికి ఎక్కువ రోజులు అందుబాటులో ఉంటాయి. భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ యొక్క గ్లోబల్ వెబ్‌సైట్‌లలో 50,000 కొత్త ఉత్పత్తులను విడుదల చేశారు, ఇవి నవంబర్ 17న ప్రారంభమై నవంబర్ 27న ముగిసే సేల్ లో అందుబాటు లో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ కస్టమర్‌లు హెూమ్ మరియు కిచెన్, STEM టాయ్, దుస్తులు, ఆరోగ్యం వ్యక్తిగత సంరక్షణ, కార్యాలయ ఉత్పత్తులు, ఆభరణాలు, అందం మరియు ఫర్నిచర్ సహా అనేక రకాల ఉత్పత్తులను భారతదేశవ్యాప్తంగా ఎగుమతి దారుల వద్ద కనుగొని ఆనందించగలరు. బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా హాలిడే సీజన్ ప్రారంభానికి గుర్తుగా జరిగే రెండు ముఖ్యమైన కార్యక్రమాలు ఈ సమయంలో కస్టమర్‌లు ఇంట్లో ఉపయోగించడానికి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు బహుమతిగా ఇవ్వడానికి వస్తువులను చూస్తున్నారు.

ఈ పండుగ సీజన్‌లో మీ అతిథుల కోసం 3 ఆలోచనాత్మకమైన బాదం బహుమతులు

నవతెలంగాణ-హైదరాబాద్ : దీపావళి సమీపిస్తున్న వేళ, బహుమతి ఇవ్వడమనేది కృతజ్ఞత మరియు ఆప్యాయత యొక్క అర్థవంతమైన వ్యక్తీకరణ అవుతుంది. ఆలోచనాత్మకంగా ఎంచుకున్న బహుమతులు బంధాలను బలోపేతం చేస్తాయి మరియు సంరక్షణను తెలియజేస్తాయి. ఈ పండుగ సీజన్‌లో మీ అతిథుల కోసం మీరు పరిగణించగల మూడు ఎంపికలు ఇక్కడ ఉన్నాయి. బాదంపప్పులు ఆరోగ్యం మరియు చైతన్యానికి చిహ్నం, మీ అతిథులకు అద్భుతమైన బహుమతి ఎంపికగానూ నిలుస్తుంది. ఫైబర్, ప్రోటీన్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు, అలాగే కొన్ని విటమిన్లు మరియు ఖనిజాలు వంటి పోషకాలను కలిగి ఉన్నాయి. ఆరోగ్య బుట్టను సృష్టించడం అనేది మీ ప్రియమైన వారి శ్రేయస్సు పట్ల నిజమైన శ్రద్ధను తెలియజేసే ఆలోచనాత్మక సంజ్ఞ. బాదం, ఆర్గానిక్ హెర్బల్ టీలు, నో షుగర్ ముయెస్లీ మరియు డార్క్ చాక్లెట్‌లు వంటి పోషకాలు అధికంగా ఉండే ఎంపికలను చేర్చండి.

పండుగలు అంటేనే చిరుతిళ్ళు కనిపిస్తుంటాయి. ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను ఎంచుకోవడం వల్ల మన శరీరానిక్ ఆరోగ్యం జోడించుకుంటూ వేడుకను ఆస్వాదిస్తాం.

పాలస్తీనా పిల్లల ప్రాణాలే లక్ష్యంగా..



ప్రపంచ సమకాలీనం

పాలస్తీనాకు చెందిన గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిలో హతులవుతున్న వారిలో పిల్లల శాతం ఎందుకు ఎక్కువగా ఉందో చెప్పటానికి లండన్ నుంచి వెలువడే ప్రముఖ పత్రిక "ద ఎకనామిస్టు" ఒక వ్యాసంలో ప్రయత్నించింది. రెండు బలమైన దేశాల మధ్య దీర్ఘ కాలంటీ కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో చనిపోయిన దాదాపు 10వేల మంది పౌరులలో పిల్లల సంఖ్య కేవలం 550. కాబట్టి గాజాలో పిల్లలు ఎక్కువ సంఖ్యలో చనిపోవటానికి ఒక ముఖ్య కారణం పాలస్తీనా జనాభాలోగల యువత ప్రాబల్యమేనని "ద ఎకనామిస్టు" తేల్చింది. అయితే అసలు విషయం ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా పౌరుల ను ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని మారణకాండను కొనసాగిస్తూ యుద్ధ నేరానికి పాల్పడుతోంది. దీనికి పశ్చిమ దేశాల మద్దతు ఉంది. "ద ఎకనామిస్టు" రాసింది పాలస్తీనాలో జరుగుతున్న మానవ హననంపై పశ్చిమ దేశాల మీడియా రాస్తున్న కదనాలకు ఒక చక్కని ఉదాహరణ.

పాలస్తీనా పౌరుల ప్రాణాల విలువ, వేదన ఇజ్రాయిల్ పౌరుల ప్రాణాల విలువకు, వేదనకు సమానం కాదని చెప్పటమే ఇటువంటి కదనాల ఉద్దేశమని మిడిల్ ఈస్ట్ ఇన్స్టిట్యూట్స్ ప్రోగ్రాం ఆన్ పాలస్తీనియన్-ఇజ్రాయిలీ అఫైర్స్ డైరెక్టర్, ఖాలిద్ ఎల్జిండీ న్యూస్ వీక్ పత్రికకు వివరించాడు. ఇతరుల ప్రాణాలు అంతగా విలువైనవి కావనే భావన మానవ హననంలో ప్రధానాంశంగా ఉంటుందని 1948 లో జరిగిన యుఎన్ జినోసైడ్ కన్వెన్షన్ పేర్కొందని, పాలస్తీనాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండ ఒక పాఠ్య పుస్తకంలో రాసినట్టుగా జరుగుతోందని హెూలకాస్ట్ నిష్ణాతుడు రాజ్ సెగల్ అన్నాడు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మానవ హననాన్ని వివరించటంలో పశ్చిమ దేశాల ప్రభుత్వాలు, మీడియా చేస్తున్న వక్రీకరణలు ఇజ్రాయిల్ లోని ఫాసిస్టు పాశవికతను బలోపేతం చేస్తాయి. మరోవైపు పాలస్తీనా వాసులకు సహాయ సహకారాలను అందించాలని ఆశించేవారిని టెర్రరిస్టుల మద్దతుదారులుగా ముద్రవేసి వారిపట్ల సహానుభూతి లేకుండా చేయటానికి ఈ వక్రీకరణలు ఉపయోగపడతాయి.

గాజాలో ఇజ్రాయిల్ కావాలనే పిల్లలను హతమారుస్తున్నదన్న వాస్తవాన్ని దాచిపెట్టి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటంవల్లనే చనిపోయిన వారిలో పిల్లలు ఎక్కువగా ఉంటున్నారని "ద ఎకనామిస్టు" ఎంతగా వక్రీకరించినా అసలు విషయం దాగదు. ఇజ్రాయిల్ అనుంగు మిత్రదేశం అమెరికా ప్రకారం పాలస్తీనా వాసులను హింసించటం, చంపటం ఇజ్రాయిల్ తన స్వీయ రక్షణ హక్కును కాపాడుకోవటం కొరకే చేస్తోంది. నిజానికి ఇజ్రాయిల్ దురాక్రమణదారు. దురాక్రమణ చేసే దేశానికి స్వీయ రక్షణ హక్కు ఉండదనేది అందరికీ తెలిసిన విషయమే. పాలస్తీనా వాసులు పిల్లల సంఖ్యను పెంచటాన్ని ఆయుధంగా వాడుతున్నందున ఇజ్రాయిల్ తన స్వీయ రక్షణ కొరకు వారిని లక్ష్యంగా చేసుకుని హతమార్చటం సరియైన చర్యేనని "ద ఎకనామిస్టు" ప్రచురించిన వ్యాసం సమర్థిస్తోంది.

ప్రస్తుతం గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దురాక్రమణలో 10వేల మంది పాలస్తీనీయులు చపోయారు. వీరిలో సగం మంది పిల్లలు. ఇంతటి హేయమైన మానవ హననాన్ని సమర్థిస్తున్న అమెరికా ప్రపంచంలో ఒంటరి అవుతోంది. ఈ మారణ కాండను మానవాళి మరువదు. మన్నించదు.

దివాళా అంచున ఉక్రెయిన్!



ఉక్రెయిన్‌ని రష్యాపై యుద్ధానికి ఎగదోసిన అమెరికా తాను అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని స్థిరంగా ఉంచలేకపోతోంది. ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న నిధుల సరఫరా అడుగంటిందని, దానితో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని ఉక్రెయిన్‌కు అందిస్తున్న సహాయాన్ని పర్యవేక్షిస్తున్న అమెరికన్ ప్రభుత్వ ఏజన్సీ హెచ్చరించింది. "మాకు ప్రత్యక్ష బడ్జెట్ మద్దతు ఇక ఎంతమాత్రం లేదు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో చివరి నిధుల విడుదల కూడా పూర్తయింది. రానున్న నెలల్లో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించటానికిగల ఉక్రెయిన్ సామర్థ్యం బలహీనపడటమే కాకుండా యుద్ధాన్ని కొనసాగించగల శక్తిని కూడా ఉక్రెయిన్ కోల్పోతుంది." అని యుఎస్ ఎయిడ్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ఎరిన్ మెకీ సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ముందు వాంగ్మూలం ఇచ్చింది.

అమెరికా ప్రభుత్వ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్30వ తేదీనాడు ముగిసింది. ఉక్రెయిన్ తన సైనిక, సైనికేతర వ్యయం కోసం అమెరికాపైనే ఆధారపడుతోంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్, ఇజ్రాయిల్ దేశాలకు సంయుక్తంగా అత్యవసర సహాయాన్ని అందించటానికి 106 బిలియన్ డాలర్ల మొత్తాన్ని ప్రతిపాదించాడు. అయితే ఇంతవరకు అమెరికా కాంగ్రెస్ ఉక్రెయిన్ కోసం నిర్దేశించిన సహాయాన్ని ఆమోదించలేదు. అమెరికా తక్షణమే ఉక్రెయిన్ కు సహాయాన్ని అందించకపోతే ఆ దేశం నగదును ముద్రించటం లేక వేతనాలను చెల్లించకపోవటం వంటి చర్యలకు ఉపక్రమించవలసి ఉంటుంది. అదే జరిగితే ఉక్రెయిన్ లో అతి ద్రవ్యోల్బణం వస్తుంది. అది ఆ దేశ యుద్ధ సన్నద్ధతను దెబ్బతీస్తుంది. దానితో యుద్ధంలో రష్యా గెలుపు, ఉక్రెయిన్ ఓటమి ద్వారా అమెరికా ఓటమి కూడా ఖాయం అవుతుంది.